తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

ఈరమ్మకు నివాళులు

ఆలేరుటౌన్, అక్టోబర్ 19, ప్రభాతవార్త: ఆలేరు పట్టణ కేంద్రంలో రెండవ వార్డు కు సాయి గూడెంకు చెందిన ముదపాక నర్సయ్య తల్లి ముదపాక ఈరమ్మ అనారోగ్యంతో మృతి చెందిన విషయాన్ని తెలుసుకుని టీపీసీసీ మెంబర్ ఆలేరు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ బీర్ల అయిలయ్య వారి పార్టీ వా దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం వారికీ ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఎంఏ ఏజాస్, మాజీ ఎంపీటీసీ జైనుదిన్, సాయి గూడెం అధ్యక్షులు బీమాగాణి ప్రబు, ఉపాధ్యక్షులు గంగాధరి ఉపేందర్,మండల్ యూత్ అధ్యక్షులు కలకుంట్ల లోకేష్, ఎన్ ఎస్ యూ ఐ మండల్ అధ్యక్షులు సుంకరి విక్రమ్,ప్రధాన కార్యదర్శి కార్యదర్శులు వారిమట్ల లక్ష్మణ్, బొడ్డు మల్లేష్,కోశాధికారి గ్యార సురేష్,మాజీ మెంబర్ చెంద్రయ్య,గ్యార సంపత్,గజ్జెల శేఖర్,ప్రవీణ్, బొడ్డు మల్లేష్,రగుల మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్‌కు కృతజ్ఞతలు

ఆలేరుటౌన్, అక్టోబర్ 19, ప్రభాతవార్త: ఆలేరు పట్టణ కేంద్రంలో ఆలేరు లారీ ఓనర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకు బుధవారం అసోసియేషన్ అధ్యక్షులు ఎండి వలీమియా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నేషనల్ పర్మిట్ కాకుండా సింగిల్ పర్మిట్లకు మరియు గ్రీన్ టాక్స్ అమౌంట్‌ను తగ్గిస్తూ, ఓవర్ లోడ్ తో వెళ్లే లారీలను ఎక్కడ పట్టుకుంటే అక్కడ ఫైన్ కట్టుకొని రిలీజ్ చేయవలసిందిగా మరియు డ్రైవింగ్ లైసెన్స్‌ను రద్దు చేయకుండా అధికారులకు ఉత్తర్వులు జారీ చేసినందుకు ది ఆలేరు లారీ ఓనర్ అసోసియేషన్ తరపున కృతజ్ఞతలు తెలిపామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఆలేటి అజయ్, కుమార్, గౌరవ అధ్యక్షులు, పత్తి వెంకటేష్, కోశాధికారి. మూర్తల సంతోష్ రెడ్డి, ఘనగాని శ్రీనివాస్ గౌడ్, సుంకరి రఘు పటేల్, ఆలేటి రవికుమార్, ఘనగాని సిద్ధులు గౌడ్ బోడ పట్ల రాజు, లారీ డ్రైవర్లు క్లీనర్లు తదితరులు పాల్గొన్నారు

ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 19 ప్రభాతవార్త ప్రభుత్వ ఆదేశానుసారం 2022-23 సంవత్సరం వానాకాలం ధాన్యం కొనుగోలుకు హుజూర్‌నగర్ పిఏసిఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని రైతులు ఈ కేంద్రాలను రైతులు ఈ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని పిఏసిఎస్ చైర్మన్ యరగాని శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. బుధవారం పట్టణంలోని పిఏసిఎస్ కార్యాలయంలో జరిగిన డైరెక్టర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. సంఘం ద్వారా పిసిసి హుజూర్‌నగర్, పిసిసి మగ్దుంనగర్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కావున రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రంలో విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని సూచించారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు కంచర్ల మధుసూదన్‌రెడ్డి, డైరెక్టర్లు కందుల పద్మ, జక్కుల మల్లమ్మ, దుగ్గి బ్రహ్మం, భూక్యా లచ్చిరాంనాయక్, గొసుల శ్రీను, కటారి శ్రీను, సీఈవో నరేందర్‌రెడ్డి, సిబ్బంది ఉపేందర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

అకాల వర్షంతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

హుజూర్‌నగర్ అక్టోబర్ 19 ప్రభాతవార్త ఇటీవల కురిసిన అకాల వర్షాల వలన నష్టపోయిన పంట పొలాలను పరిశీలించి రైతులను ఆదుకోవాలని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దుగ్గి బ్రహ్మం అన్నారు. రైతు సంఘం ఆధ్వర్యంలో బుధవారం రైతులతో కలిసి మండల వ్యవసాయాధికారి స్వర్ణకు వర్షంతో నష్టపోయిన పంట పొలాలను పరిశీలించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. హుజూర్‌నగర్ పట్టణ, మండల పరిధిలోని గ్రామాల్లో అకాల వర్షం వలన పంట పొలాలు నేలకొరిగి రైతులు తీవ్రంగా నష్టపోయారని తక్షణమే వ్యవసాయశాఖ, రెవిన్యూశాఖ అధికారులు పంట పొలాలు నష్టపోయిన రైతుల వివరాలు సేకరించి వారికి ప్రభుత్వ పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. మండల సిపిఎం కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్, వెంకటచంద్ర, వీరయ్య, మేగడ రాములు, వెంకటరెడ్డి, నర్సింహాచారి, రామకృష్ణరెడ్డి, వెంకన్న, పాండు, వీరస్వామి, శ్రీనివాస్, షేక్ సైదా తదితరులు పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక విధానాలపై ఐక్య పోరాటాలు

- సిఐటియు జిల్లా కార్యదర్శి పొలిశెట్టి యాదగిరిరావు

నేరేడుచర్లటౌన్ అక్టోబర్ 19 ప్రభాతవార్త కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలపై ఐక్య పోరాటాలకు అన్ని రంగాలకార్మికులు సిద్ధం కావాలని సిఐటియు జిల్లా కార్యదర్శి పొలిశెట్టి యాదగిరిరావు పిలుపునిచ్చారు. బుధవారం నేరేడుచర్లలో నీలా రామ్మూర్తి అధ్యక్షతన నిర్వహించిన సిఐటియు మండల మహాసభలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కార్మికులను బానిసలుగా చేసే లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్‌పరం చేయడాన్ని ఉపసంహరించుకోవాలని, అసంఘటితరంగ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని, రాష్ట్రంలోని షెడ్యూల్ పరిశ్రమ కార్మికులకు కనీస వేతన జీవోను సవరించాలని, మధ్యాహ్న భోజన కార్మికులకు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ మహాసభలో సిఐటియు సీనియర్ నాయకులు పారేపల్లి శేఖర్‌రావు, కొండపల్లి వరలక్ష్మి, వట్టెపు సైదులు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు కొదమగుండ్ల నరేష్, సిరికొండ శ్రీను, రైతుసంఘం నాయకులు పాతూరి శ్రీను, లారీ వర్కర్స్ యూనియన్, ఆటో యూనియన్, మిల్లు డ్రైవర్లు, హమాలీ, మధ్యాహ్న భోజన కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు, తోపుడు బండ్ల కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద ఇంజనీరింగ్ విద్యార్థినికి క్రాంతినికేతన్ చేయూత

నేరేడుచర్లటౌన్ అక్టోబర్ 19 ప్రభాతవార్త నేరేడుచర్ల మున్సిపాల్టీ పరిధిలోని నిరుపేద ఇంజనీరింగ్ విద్యార్థిని గందె అశ్వనికి బుధవారం క్రాంతినికేతన్ సంస్థ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయాన్ని అందజేశారు. విద్యార్థిని తల్లిదండ్రులు ఇంజనీరింగ్ విద్యను అందించేందుకు ఆర్థిక సహకారం అందించాలని విద్యార్థిని తల్లిదండ్రులు కోరగా స్థానిక బాల నవీన్ రూ.20వేలు ఆర్థిక సహకారాన్ని విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో క్రాంతినికేతన్ సంస్థ అధ్యక్షులు సుంకర క్రాంతికుమార్, సభ్యులుజింకల భాస్కర్, కొప్పు రామకృష్ణగౌడ్, విద్యార్థిని తల్లిదండ్రులు పాల్గొన్నారు.

గ్రూప్ యాక్సిడెంట్ పాలసీని వినియోగించుకోండి

తిరుమలగిరి అక్టోబర్ 19 ప్రభాతవార్త పోస్టాఫీస్ నుండి చేస్తున్న గ్రూప్ యాక్సిడెంట్ పాలసీని ప్రజలు వినియోగించుకోవాలని ఈస్ట్‌జోన్ అధికారి జి.సురేష్‌గౌడ్ చెప్పారు. బుధవారం మండలకేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో ఈ పాలసిని వినయోగదారులతో చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోస్టాఫీస్ నూతనంగా తీసుకున్న నూతన సామాహిక పాలసిని 18 సంవత్సరాల నుండి 65 సంవత్సరాలు ఉన్న ప్రతి ఒక్కరు రూ.399లతో రూ.10 లక్షల బీమా సౌకర్యం పొందవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంవో వెంకన్న, ఎస్‌పిఎం ఉప్పలయ్య, బిపిఎం చైతన్యభార్గవ్, వంశుద్దీన్,యాదగిరి, స్రవంతి, పవన్, క్రాంతికుమార్, సతీష్, పాషా, వేణు తదితరులు పాల్గొన్నారు.

రెండవ విడత గొర్రెల పథకానికి నగదు ఇవ్వాలి

తిరుమలగిరి అక్టోబర్ 19 ప్రభాతవార్త రాష్ట్ర ప్రభుత్వం గొర్రెల పెంపకందారులకు రెండవ విడత గొర్రెల పథకంలో నగదు అందించాలని గొర్రెల, మేకలపెంపకందార్ల జిల్లా అధ్యక్షుడు కడెం లింగయ్య డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని వెలిశాల గ్రామంలో ఆ సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 50 సంవత్సరాలు నిండిన ప్రతి గొర్రెల కాపరికి రూ.5వేల చొప్పున వృద్ధాప్య పింఛన్ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కడారిలింగయ్య, మండల కార్యదర్శి ఎల్లెంల అశోక్, మధు, యాకయ్య, మల్లేష్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

నేరేడుచర్లలో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయాలి

నేరేడుచర్లరూరల్ అక్టోబర్ 19 ప్రభాతవార్త నేరేడుచర్ల మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో మూత్ర పిండాలు వైఫల్యం అయిన వారికోసం డయాలసిస్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని డయాలసిస్‌తో ఇబ్బంది పడుతున్న నారాయణరెడ్డి, కృష్ణయ్య, జానిమియాతదితరులు కోరుతున్నారు. నేరేడుచర్ల, పాలకీడు, గరిడేపల్లి తదితర మండలాలకు చెందిన డయాలసిస్ రోగులుదూరం వెళ్లలేక ఇబ్బందులు పడుతున్నారని వెంటనే నేరేడుచర్ల ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. మిర్యాలగూడ తదితర డయాలసిస్ కేంద్రాలలో 24 గంటలు రోగులకు డయాలసిస్ చేస్తున్నారని దీని వలన ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. రాత్రిపూట డయాలసిస్ చేయడం వలన రవాణా సౌకర్యం లేక ఇబ్బందులకు గురవుతున్నారని, మరొక సెంటర్‌ను నేరేడుచర్లలో ఏర్పాటు చేసినట్లయితే డయాలసిస్ రోగుల ఇబ్బందులు తొలగిపోతాయన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వైద్య ఆరోగ్యశాఖను సమర్ధవంతంగా నిర్వహిస్తూ ప్రజలకు వైద్యాన్ని అన్ని విషయాల్లో అందుబాటులోకి తెచ్చిందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్, ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావులు దృష్టి సారించి నేరేడుచర్లలో డయాలసిస్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని కోరారు.

ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

మఠంపల్లి అక్టోబర్ 19 ప్రభాతవార్త ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలోని శ్రీ రాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసిం హ స్వామి నిత్య కళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణ తంతు కార్యక్రమాన్ని వందలాది మంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాలలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మీనర్సిం హమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రాశి నియో విత్తనాలతో అధిక దిగుబడి

నాగారం అక్టోబర్ 19, ప్రభాతవార్త: నాగారం మండలం ఫణిగిరి గ్రామానికి చెందిన రైతు దయ్యం వెంకన్న తన వ్యవసాయ భూమిలో రాశి కంపెనీ వారి రాశి నియో పత్తి విత్తనాలను సాగు చేసి అధిక దిగుబడి సాధించారని రాశి కంపెనీ మేనేజర్ ముజ్జయిద్ అన్నారు. బుధవారం ఆయన రైతు వెంకన్నను ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ రకమైన పెద్ద కాయలు కలిగి ఉంటుందని అధిక దిగుబడిస్తుందని అన్నారు. గులాబీ రంగు పురుగు నివారణకు చేపట్టే సస్య రక్షణ చర్యలకు రైతులకు అవగాహన కల్పించారు. ఒక చెట్టుకు 80 నుండి 90 కాయి కలిగి ఉంటాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ తిగుళ్ల నరేష్, రైతులు జంపాల జనార్ధన్, జంపాల తిరుపతయ్య, ఆలకుంట్ల శంకర్ అంబేద్కర్ తదితర రైతులు పాల్గొన్నారు.

ఆగిపోయిన పెన్షన్లు వెంటనే ఇవ్వాలి

మేళ్ళచెరువు అక్టోబర్ 19 ప్రభాతవార్త మండలకేంద్రమైన మేళ్ళచెరువులో బుధవారం జరిగిన మండలస్థాయి సిపిఎం సమావేశంలో మండల కార్యదర్శి వట్టెపు సైదులు మాట్లాడుతూ ఇటీవల నూతనంగా మంజూరైన పెన్షన్‌దారులకు మొదటి నెలలో పెన్షన్లు ఇచ్చారని, రెండవ నెలలో పెన్షన్లు కొంతమందికి ఆగిపోయాయని, ఆగిపోయిన పెన్షన్లు వెంటనే ఇవ్వాలని అధికారులను, ప్రభుత్వాన్ని కోరారు. ఇది గాక నూతన పెన్షన్లు మంజూరైన జాబితాలలో కూడా ప్రతి గ్రామంలో అర్హులైన నిరుపేదలకు కొంత మందికి నూతన పెన్షన్ మంజూరు కాలేదని, వెంటనే వారికి కూడా మంజూరు చేయాలని కోరారు.మొత్తం మీద మండలంలో అర్హత గల పేదలకు సుమారు 250మందికి మంజూరు కాలేదని రెండవ నెలలో పెన్షన్ ఆగిపోయిన వారు సుమారు 200 మంది ఉన్నారని, మొత్తం మీద 450మందికి పెన్షన్లు ఇచ్చి అన్ని గ్రామాల లో గల అర్హత గల నిరుపేదలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. మండల అధికారులకు వనతిపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో అన్ని గ్రామాల నాయకులు, అధిక సంఖ్యలో పెన్షన్ రానివారు పాల్గొన్నారు.

కళ్యాణ మహోత్సవానికి ముస్తాబైన శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయం

నేరేడుచర్లటౌన్ అక్టోబర్ 19 ప్రభాతవార్త ఈనెల 21న నిర్వహించనున్న దశమ దివ్య కళ్యాణ వారి క్షోత్సవ మహోత్సవానికి నేరేడుచర్లలోని శ్రీశ్రీదేవి భూదేవి సమేత శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయాన్ని ఆలయ ధర్మకర్తలు పాలాయి శ్రీనివాసరావు, పాల్వాయి రమేష్‌లుముస్తాబు చేశారు. కళ్యాణ మహోత్సవానికి ఆలయానికి నూతన రంగులు వేసి, విద్యుదీపాలంకరణ, పూలమాలలతో అలంకరణ కార్యక్రమాలు చేపడుతున్నారు. కళ్యాణ మహోత్సవ సందర్భంగా ఆలయ పూజారి ఇరువంటి శ్రీనివాసశాస్త్రి ఆధ్వర్యంలో సుప్రభాతసేవ, పంచామృత సహిత నానాగంధ అన్నాదికాభిషేకం, లక్ష పుష్పార్చన, సాయం త్రం పవళింపు సేవ, మధ్యాహ్నం 12 గంటల నుండి మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. లోకకళ్యాణం కొరకు నిర్వహించే ఈ పవిత్ర కళ్యాణ మహోత్సవంలో వేలాది సంఖ్యలో భక్తులు పాల్గొనాలని ఆలయ ధర్మకర్తలు కోరారు.

రోడ్డు ప్రమాదంలో ఒక్కరు మృతి, మరొకరికి గాయాలు

పెద్దవూర, అక్టోబర్ 19 ప్రభాతవార్త: రోడ్డు ప్రమాదంలో ఒక్కరు మృతి, మరొకరికి గాయాలు అయిన సంఘటన మండలంలోని చౌరస్తా వద్ద చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పెద్దఅడిశర్లపల్లి మండలం, చిల్కమర్రి గ్రామానికి చెందిన ఇరిగి సైదులు మంగళవారం సంగారం గ్రామానికి చెందిన తన మామ కొరివి వెంకటయ్య అను అతనితో కలసి తమ బంధువుల ఇంట్లో శారీ పంక్షన్ ఉండగా కార్డులు పంచుతున్నారు. మంగళవారం రాత్రి బట్టుగూడెం తమ యొక్క పల్సర్ మోటార్ సైకిల్‌పై సంగారం గ్రామానికి వెళ్తుతుండగా పెద్దవూర చౌరస్తా వద్ద ఎదో గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో బండిపై ఉన్న ఇద్దరికి తీవ్ర గాయాలు అయినాయి. ఇద్దరిని ఆసుపత్రికి తరలిస్తుండగా ఇరిగి సైదులు మార్గం మధ్యలో చనిపోయారు. వెంకటయ్యను మెరుగైన చికిత్స నిమిత్తం హైద్రాబాద్‌కు తరలించడం జరిగింది. మృతుడి తండ్రి ఇరిగి వెంకటయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ పరమేష్ తెలిపారు.

అలివేలు కుటుంబానికి న్యాయం చేయాలి

పెన్‌పహాడ్, అక్టోబర్ 19, ప్రభాతవార్త: మండల పరిధిలోని అన్నారం బ్రిడ్జి గ్రామానికి చెందిన వేముల అలివేలు కుటుంబానికి న్యాయం జరిగేలా చూడాలని బిజెపి మండల అధ్యక్షులు పోకల రాములు, మండల ఇంచార్జ్ పోకల వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం అన్నారం బ్రిడ్జ్ గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు గ్రామానికి చెందిన శట్టియార్ వాసు కన్నమ్మ కుమార్తె వేముల అలివేలు గత 30 సంవత్సరముల నుండి తల్లిదండ్రులను పోషిస్తూ వారు తనకు కేటాయించిన 180 గజాల స్థలంలో గత 18 సంవత్సరాల క్రితం రెండు గదుల రెండు గదుల ఇల్లు నిర్మించుకుని గ్రామపంచాయతీ రికార్డుల ప్రకారం ఇంటి నెంబర్, 1-199 ఇంటిలో నివాసం ఉంటున్నారు గత 30 సంవత్సరాల క్రితం తన భర్త వదిలేసిన అప్పటికీ ముగ్గురు పిల్లలతో జీవనం సాగిస్తూ ఉండగా పెద్ద కుమారుడు వెంకటేష్ గత రెండు నెలల క్రితం మృతి చెందాడు. మృతుని భార్య అనిత ఇద్దరు కుమారులు అనాధలుగా మిగిలారు ఇదేమీ పట్టించుకోకుండా తన పెద్ద తమ్ముడు శేట్టియార్ వెంకటేశ్వర్లు తన అత్త మామలైన పచ్చప లక్ష్మి, ధర్మయ్య లతో కలిసి తన తల్లి తండ్రి సంపాదించిన ఆస్తి అని ఇంటి నుంచి వెళ్లిపోవాలని ఇంట్లో సామానంతా రోడ్డుపై పడి వేయడంతో కోడలు తో పాటు మనవళ్లు రోడ్డున పడ్డరని ఈ విషయం మీద ఈనెల 10న నలుగురు వ్యక్తులపై పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ వారు పట్టించుకోవడంలేదని అన్నారు. వెంటనే ఈ విషయం పై పోలీసులు అధికారులు జోక్యం చేసుకుని అలివేల కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో వివిధ పార్టీల నాయకులు చెరుకు ఉపేందర్, మీసాల శ్రీ రాములు, చెన్ను రమణారెడ్డి, సంకర మద్ది పుల్లారెడ్డి, ఇసుకపల్లి రమణయ్య, బొజ్జ వెంకటేశ్వర్లు, నక్క శంకర్, నకిరేకంటి వెంకటేశ్వర్లు, పొడ పంగి లెనిన్, యగడి వెంకటయ్య, చిట్యాల సతీష్, కటకం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ధరవత్ నిఖిల్ కుటుంబానికి పరామర్శ

సూర్యాపేట, అక్టోబర్ 19, ప్రభాతవార్త: స్థానిక చివ్వేంల మండల కేంద్రం రాజు తండా గ్రామ వాస్తవ్యులు ధరవత్ నిఖిల్ ఇటీవల కాలంలో హత్యకు గురియయినా సంఘటన చాలా బాధాకరం అనీ జాతీయ మానవహక్కుల సంఘం వారు ఈ సందర్భంగా సూర్యాపేట పట్టణ మాజీ కౌన్సిలర్ ధరవత్ భాస్కర్,తల్లి ధరవత్ సంధ్య, అక్క ధరవత్ శుష్మాన వారి కుటుంబాన్ని పరామర్శించిన, (ఎన్ఎన్‌హెచ్‌ఆర్ఎఫ్) తెలంగాణ రాష్ట్ర సీనియర్ సిటిజెన్ చీఫ్ డా. దుర్గం ప్రభాకర్, నేషనల్ నింబిల్ హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు జాటోత్ డేవిడ్ రాజు వారి కుటుంబాన్ని పరామర్శించి.చేతికి ఎదిగి వచ్చి కుటుంబనికి పెద్ద దిక్కుగా వుండి ఆదుకునే సమయంలో ఒక్క గానోక్క కుమారుని కోల్పోయి దుఃఖ సాగరంలో వున్నా కుటుంబాన్ని ఓదార్చారు. అనంతరం డా దుర్గం ప్రభాకర్ మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా యస్. పి. రాజేంద్ర ప్రసాద్ కమిటీ వేసి విచారణ చేపట్టినారు అనీ తొందరలోనే మీ కుటుంబానికి న్యాయం జరుగుతుంది అనీ అన్నారు.జిల్లా అధ్యక్షులు జాటోత్ డేవిడ్ రాజు మాట్లాడుతూ ప్రబుత్వం దొషులను గుర్తించి కఠినంగా శిక్షించాలని బాధితులకు న్యాయం చేయాలనీ మేము కూడా ఈ సంఘటనపై తెలంగాణ రాష్ట్ర మానవహక్కుల సంఘానికి మరియు తెలంగాణ రాష్ట్ర డి. జి. పి,కి ద్రుష్టి కి తీసుకొని ఫోనున్నట్లు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గుగులోత్ బాలాజీ నాయక్, ధరవత్ నాగు నాయక్, రెడీపల్లి ప్రేమ్ సాగర్, యాడవెల్లి అబ్రాహాము తదితరులు పాల్గొన్నారు.

నిర్మాణానికి కృషి చేస్తా

శాసనసబ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి

నల్లగొండ అర్బన్, అక్టోబర్19,(ప్రభాత వార్త: లతీఫ్ షా ఉల్లాఖాది ఉత్సవాల కొరకు గుట్ట పైకి ఘాట్ రొడ్ నిర్మాణానికి కృషి చేస్తానని నల్లగొండ శాసన సబ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి అన్నారు. బుధవారం గుడి మెట్ల వద్ద ఏర్పాటుచేసిన ఉర్సు ఉత్సవ సమితి సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు జిల్లాలో పవిత్రమైన పుణ్యక్షేత్రాల్లో లతీఫ్ సాబ్ గుట్ట ఒకటి అన్నారు. రాత్రి సబ్ కోర్సు ఉత్సవాలకు ఇతర జిల్లాల నుండి కూడా ఎంతోమంది భక్తులు వస్తుంటారు అని అన్నారు. సెక్యులరిజాన్ని కాపాడే కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని మతాల వారిని సమాన దృష్టితో చూస్తున్నారన్నారు. దసరా క్రిస్మస్ రంజాన్ వారివారి పండుగలకు ప్రత్యేక నిధులు కేటాయించి ఉత్సవాలు జరుపుకునేలా ముఖ్యమంత్రి కేసీఆర్ చర్యలు చేపడుతున్నారని అన్నారు. లతీఫ్ సబ్ గుట్టపైకి ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న ఘట్టం నిర్మాణానికి కృషి చేస్తున్నట్టు వెల్లడించారు. మునుగోడు ఉప ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ ఉన్నందున నిర్మాణం చేపట్టలేకపోయామని త్వరలోనే చేపడుతున్నట్టు వెల్లడించారు .ప్రతి సబ్ గుట్టపైకి ఘాట్రోడ్ నిర్మాణానికిఇరవై కోర్టులు బ్రహ్మంగారి గుట్టపైకి పది కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేయడానికి కృషి చేస్తున్నట్టు వెల్లడించారు .టీఆర్ఎస్ పార్టీ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యమంత్రి కెసిఆర్ను ఆహ్వానిస్తున్నట్లు వెల్లడించారు .ముఖ్యమంత్రి కెసిఆర్ ద్వారానే నిధులు మంజూరు ప్రకటించనున్నట్లు వెల్లడించారు .నల్లగొండ పట్టణం శరవేగంగా అభివృద్ధి చేయడానికి ముఖ్యమంత్రి సహకారంతో కృషి చేసినట్టు వెల్లడించారు .నవంబర్ పది నుండి ప్రారంభం కానున్న కోరుతూ ఉత్సవాలకు పురపాలక శాఖ నుండి కావలసిన అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయనున్నట్టు వెల్లడించారు .ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమణాచారి, అఖిలపక్ష నాయకులు జాఫర్, ఆ సంతోషం, ఎంఐఎం హశంసిపిఎం హశం, జాన్, రషీద్,జమాల్ ఖాద్రీ, షమీ ఖాద్రి, ఓబేద్ రజియో ద్దీన్, రఫీ, రషీద్, ఎండీ సలీం, ఒకరు వెంకన్న, మాధగొని నవీన్ గౌడ్, పూజిత శ్రీను, ముంతాజ్, తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయండి

ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి పిలుపు

నల్లగొండ అక్టోబర్ 19(ప్రభాత వార్త: మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో ఈనెల 28న జరుగుతున్న తెలంగాణ మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర మూడో మహాసభలకు ఆసుపత్రి కార్మికులు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈనెల 28 న మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ఎస్.ఎం. కన్వెన్షన్ హాల్ జరిగే తెలంగాణ మెడికల్ కాంట్రాక్టు ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) రాష్ట్ర మూడో మహాసభలను విజయవంతం కాంక్షిస్తూ బుధవారం నల్లగొండ జిల్లా కేంద్ర ఆస్పత్రిలో వాల్ పోస్టర్స్ ను ఆవిష్కరించారు . ఈ సందర్భంగా పల్లా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రబుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న శానిటేషన్, పేషెంట్ కేర్ సెక్యూరిటీ గార్డ్ ,సూపర్వైజర్ కార్మికులు దశాబ్దాల తరబడి అరకోర వేతనాలకు పని చేస్తున్న నేటికీ క్రమబద్ధీకరణకు నోచుకోవడం లేదని ఆరోపించారు. కార్మికులు అనేక పోరాటాలు చేసి సాధించుకున్న జీవో నెంబర్ 21 అమలు కాకపోవడం చేత కార్మికులు పెద్ద ఎత్తున ఆర్థికంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రబుత్వం కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని రెగ్యులర్ ఉద్యోగులకు కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికులకు అమలు చేసిన పిఆర్సి జీవో నెంబర్ 60 ని ప్రస్తుతం థర్డ్ పార్టీ ఏజెన్సీల కింద ఉన్న శానిటేషన్ ,సెక్యూరిటీ గార్డ్, పేషెంట్ కేర్ కార్మికులకు కూడా వర్తింప చేసిందని దీనితో ప్రబు

ఐకేపీ కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

హాలియా, ప్రభాతవార్త. అక్టోబర్ 19: రాష్ట్రంలో ఖరీఫ్ ధాన్యం కొనుగోలు కోసం ఐకేపీ కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం హాలియాలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో అయన మాట్లాడుతూ వర్షాల కారణంగా తడిసి రంగుమారిన ధాన్యానికి కూడా గిట్టుబాటు ధర కల్పించాలన్నారు. ఈఖరీఫ్ సీజన్‌లో బోర్లు, బావుల కింద వేసిన వరి పంట కోత తీస్తున్నారని, గత 15 రోజులుగా ధాన్యం ఐకేపీ కేంద్రాల్లో నిలువ చేసుకొని రైతులు ఎదురుచూస్తున్నారన్నారు. కురుస్తున్న వర్సాలకు వరిచేలు అడ్డం పడి రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆందోళన వ్యక్తం చశ్రారు. ప్రభత్వం ఇప్పటి వరకు ధాన్యం కొనుగోలు విషయంలో ఎలాంటి ప్రకటనల చేయకపోవడంతో రైతులు చాలా ఆందోళనకు గురవుతున్నారని పేర్కొన్నారు. హాలియాలో 49వ సర్వే నెంబర్‌లో నివాసముంటున్న పేదలకు తక్షణమే ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని, రోడ్ల వీధిలైట్లు, డ్రైనేజీ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కూన్‌రెడ్డి నాగిరెడ్డి, అవుతా సైదులు, కుర్ర శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

విజయవంతమైన జాబ్‌ఫెయిర్

భువనగిరి, అక్టోబర్ 19 ప్రభాతవార్త : లక్ష్మీనర్సింహస్వామి కళాశాలలో బి డాటా టెక్నాలజీ సంస్థవారు బుధవారం నిర్వహించిన జాబ్ ఫెయిర్‌లో 20 విద్యార్థులు ఎంపిక చేయబడినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.శ్రీనివాస్ తెలిపారు. అమెరికా, అట్లాంట, చికాగోలో అనుబంధంగా పనిచేయుటకు ట్రైనింగ్ మరియు బోజన వసతి కల్పించి ఉద్యోగాలు అందించుటకు ఇంటర్వ్యూలు నిర్వహించగా 20 మంది విద్యార్థులు ఎంపికయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిడాటా టెక్నాలజి సంస్థ హెచ్ఆర్ మేనేజర్ హిమజలంక, అడ్మిన్ మేనేజర్ శ్రీనివాసరాజు, శ్రీలత, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.రమేష్, కృష్ణయ్య, సుదా, బాలరాజు, ఆర్.సిద్దిరాములు, విద్యార్థులు పాల్గొన్నారు.

బిజెపిలో చేరిన హరిశంకర్ గౌడ్

మోటకొండూర్, అక్టోబర్ 19 ప్రభాతవార్త : డిల్లీలోని బిజెపి కేంద్ర కార్యాలయంలో కేంద్ర మంత్రులు భూపేంద్ర యాదవ్, కిషన్‌రెడ్డి, పార్లమెంటు బోర్డు మెంబర్, రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె.లక్ష్మణ్, బిజెపి జాతీయ ప్రదాన కార్యదర్శి తరుణ్ చుక్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్, చేరికల కమిటి చైర్మన్ ఈటల రాజేందర్, బిజెపి జాతీయ ఉపాధ్యక్షులురాలు డికె అరుణ సమక్ష్యంలో మాజి పార్లమెంట్ సభ్యులు డాక్టర్‌తో కలిసి బిజెపి పార్టీలో సుదగాని ఫౌండేషన్ చైర్మణ్ సుదగాని హరిశంకర్ గౌడ్ చేరారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వర్‌రావు, తెలంగాణ బిజెపి యాత్ర ప్రముఖ్ గంగిడి మనోహర్‌రెడ్డి, తూళ్ల వీరే ందర్, మాదగోని శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

గీత పనివారల సంఘం 65వ వార్షికోత్సవ వేడుకలు

మోటకొండూర్, అక్టోబర్ 19 ప్రభాతవార్త : మండల కేంద్రంలోని గౌడ సంఘం భవనం ఆవరణలో గీత పనివారల సంఘం 65వ వార్షికోత్సవం సందర్భంగా గీత పనివారల సంఘం జిల్లా నాయకులు బొలగాని సత్యనారాయణ పాల్గొని గీత పనివారల సంఘం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు గాదగాని మాణిక్యం, మండల అధ్యక్షులు తొండ ఆగయ్య, పట్టణ అధ్యక్షులు తండ రంగయ్య, నాయకులు పల్లె వెంకన్న, గడ్డం అంజయ్య, గాజుల వెంకటేశ్, గడ్డం జహంగీర్, గాజుల బాలరాజు, సత్యనారాయణ, నర్సయ్య, యాదయ్య, కృష్ణ, గౌడ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జనావాసాల మధ్య ఉన్న రైస్ మిల్లును తొలగించండి

మోత్కూర్, అక్టోబర్ 19 ప్రభాతవార్త : మోత్కూర్ మున్సిపాలిటి పరిధిలోని 11వ వార్డులో నివాస గృహాల వద్ద, పట్టణ ప్రధాన చౌరస్తా వద్ద గల రాదాకృష్ణ రైస్‌మిల్లును జనావాసాలకు దూరంగా తరలించాలని జిల్లా కలెక్టర్ మరియు అడీషనల్ జిల్లా కలెక్టర్‌కు మోత్కూర్ పట్టణ ముఖ్యులు తొలగించాలని వినతిపత్రం అందజేశారు. సివిల్ సప్లై మేనేజర్‌కు, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారికి, పరిశ్రమల అదికారికి ఫిర్యాదు చేసినట్లు పట్టణ ప్రముఖులు తెలిపారు. రైస్ మిల్లు నుండి వచ్చే దుర్వాసనతో మరియు శబ్ద కాలుష్యం ఏర్పాడి చిన్న పిల్లలకు, వృద్దులకు తీవ్ర అస్వస్తతకు గురవుతున్నారని, రైస్ మిల్లులో వచ్చే తౌడుతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మొరిగాల శ్రీను, ఎర్కల ఎంకన్న, ఎరుకల జహంగీర్, అన్నెపు యాదగిరి, అన్నెపు యాకూబ్, గునగంటి శ్రీధర్, అవినాష్, నరేష్, బుర్ర యాదగరి, బిక్షం, ముత్యం అంజయ్య, సురేష్, సంతోష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మహాసభలకు బయలుదేరిన గౌడకులస్తులు

అడ్డగూడుర్, అక్టోబర్ 19 ప్రభాతవార్త : గౌడ కులస్తుల రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని అడ్డగూడూర్ మండలానికి చెందిన గీత కార్మికులు యాదగిరిగుట్టకు బయలుదేరారు. గీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు జీవిత బీమా, కార్మికుల ఎక్స్‌గ్రేషియా వంటి డిమాండ్ల కోసం ప్రభుత్వం గీత కార్మికులకు చెట్లు ఎక్కేందుకు యంత్రాలను అందించాలని రాష్ట్ర మహాసభల్లో తమ సమస్యలను వినిపించేందుకు బయలుదేరారు. రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని అడ్డగూడూర్ మండల కమిటి తరపున పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం మండల అధ్యక్షులు పూజరి సైదులు, ప్రధాన కార్యదర్శి గడ్డం లక్ష్మిపతి, ఉపాధ్యక్షులు బుర్ర ముత్తయ్య, వేముల వెంకన్న, దోమగాని శ్రీను, కప్పల చంద్రయ్య, వెంకన్న, బండి నాగయ్య, గడ్డం సోమన్న, రాములు తదితరులు పాల్గొన్నారు.

సేంద్రీయ పద్ధతులను అవలంభిస్తూ అధిక దిగుబడి సాధించాలి

హాలియా, ప్రభాతవార్త. అక్టోబర్ 19: సేంద్రీయ పద్ధతులను అవలంభిస్తూ బత్తాయి సాగులో తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి సాధించవచ్చని జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమల అధికారి సంగీత లక్ష్మి రైతులకు సూచించారు. బుధవారం అనుముల మండలం రామడుగు గ్రామంలో జిల్లా ఉదాయ్న, పట్టుపరిశ్రమ శాఖ నల్లగొండ జల్లా అధ్వర్యంలో బత్తాయి రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా వర్షపాత సమయంలో బత్తాయి సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి రైతులకు వివరించారు. అదే విధంగా బత్తాయి మొక్కల అంట్ల ఎంపికలో జాగ్రత్తలు పాటించాలని తెలియజేశారు. కార్యక్రమంలో కొండమల్లేపల్లి శాస్త్రవేత్త డాక్టర్ సురేష్, వెంకటరమేష్, కృషి విజ్ఞాన కేంద్రం కంపాసాగర్ శాస్త్రవేత్త హిమబిందు, హాలియా డివిజన్ సహాయ సంచాలకులు వెంకటరవీందర్, సరిత, మురళి, ఉద్యాన అధికారులు రవినాయక్, శ్వేత, శ్యాంసుందర్‌రెడ్డి, అభిలాష్, సత్యనారాయణ, అరవింద్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

కూసుకుంట్ల గెలుపు కోసం...

మోకాళ్లపై ఆలయం మెట్లు ఎక్కిన టిఆర్ఎస్ యూత్ నాయకులు

మర్రిగూడ, అక్టోబర్ 19 ప్రభాతవార్త మునుగోడు నియోజకవర్గ ఉప ఎన్నికల టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి గెలుపును కాంక్షిస్తూ బుధవారం టిఆర్ఎస్ యువజన సంఘం నాయకులు మోకాళ్లపై నడుస్తూ గుట్టపైకి ఎక్కి స్వామి వారిని దర్శించుకున్నారు. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని వట్టిపల్లి గ్రామంలోని గుట్టపై గల రామలింగేశ్వరస్వామి ఆలయానికి సంబంధించిన 116 మెట్లను టిఆర్ఎస్ యువజన సంఘ ఉపాధ్యక్షుడు మహేందర్, నాయకులు రమావత్ తరుణ్‌నాయక్‌లు మోకాళ్లపై నడుస్తూ మెట్లు ఎక్కుతూ మెట్టుకొక కొబ్బరికాయ కొడుతూ నినాదాలు చేసూ స్వామి వారిని దర్శనం చేసుకున్నారు. అనంతరం స్వామి వారికి పాలాభిషేకం, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాల్ మారె ్కట్ కమిటీ చైర్మన్ దంటు జగదీశ్వర్, టిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు మారగోని వెంకటయ్య, నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఏఐసిసి అధ్యక్షులుగా ఎన్నికైన మల్లికార్జున ఖర్గే

భువనగిరి, అక్టోబర్ 19 ప్రభాతవార్త : ఏఐసిసి అధ్యక్షులుగా మల్లికార్జున ఖార్గే ఎన్నిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ భువనగిరి పట్టణ కాంగ్రెస్ కార్యాలయంలో సంబరాలు నిర్వహించి స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా పిసిసి మెంబర్ తంగళ్లపలి రవికుమార్ మల్లికార్జున ఖార్గేకు శుభాకాంక్షలు తెలిపారు. మల్లికార్జున ఖార్గే ఆధ్వర్యంలో దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకువచ్చే విధంగా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి ఎండి.మజార్, యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు ఎండి.అవేజ్ చిస్తీ, కౌన్సిలర్లు ఎండి.నజీమా సలావుద్దిన్, పచ్చల జగన్, వడిచర్ల కృష్ణ యాదవ్, రామకృష్ణ, శేఖర్, మదు, యేగేందర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వాత్సల్య కాలేజ్ ఫార్మసి విద్యార్థుల స్వాగత వేడుకలు

భువనగిరి, అక్టోబర్ 19 ప్రభాతవార్త : యాదాద్రి భువనగిరి జిల్లా అనంతారం గ్రామం నందు వాత్సల్య కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో ఘనంగా ఫార్మసీ విద్యార్థుల స్వాగత వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వాత్సల్య గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ చైర్మన్ దరిపల్లి నవీన్‌కుమార్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం కళాశాల ఫౌండర్ స్వర్గీయ దరిపల్లి అనంతరాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫార్మసి ప్రొఫెషన్ ఎంచుకున్న విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ముఖ్యంగా కరోనా సమయంలో ఈ సమాజానికి ఫార్మసిస్టులు అందించిన సేవలు ఘననీయమైనవని తెలిపారు. విద్యార్థులు వారి చదువుతో పాటు క్రొత్త కొత్త ఆవిష్కరణలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్‌కుమార్, ఖమ్మం కరస్పాండెంట్ దరిపల్లి కిరణ్‌కుమార్, ప్రిన్సిపాల్ జిలకర వెంకట సురేష్, హెడ్ ఆఫ్ డిపార్మెంట్ రవికుమార్, వైస్ ప్రిన్సిపాల్ నాగేశ్వరారావు, అసోసియేట్ ప్రొఫెసర్ రంగా, వెలమారెడ్డి, ఉమా జ్యోతి, బజాజ్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు అశ్విని, సృజన్, రమేష్ విస్మయి, స్వాతి, వెంకటేస్, జయరావు, విజయ, గోపాలకృష్ణ, ఎన్ కులశేఖరన్, వెంకటేశ్వర్‌రెడ్డి, అర్జున్, నరేందర్‌రెడ్డి, కరుణాకర్, లావణ్య పాల్గొన్నారు.

ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

మఠంపల్లి అక్టోబర్ 19 ప్రభాతవార్త ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలోని శ్రీ రాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసిం హ స్వామి నిత్య కళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణ తంతు కార్యక్రమాన్ని వందలాది మంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాలలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట ్టపల్లిరావు, కార్య నిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీ నారాయణచార్యులు, లక్ష్మీనర్సిం హమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

చిట్యాల, అక్టోబర్ 19 ప్రభాతవార్త చిట్యాల రెడ్డి యువజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పేద రెడ్డి కుటుంబానికి చెందిన దేవిరెడ్డి సుమతమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. దశదిన కార్యక్రమానికి రెడ్డి యువజన సంక్షేమ సంఘం తరపున రూ. 25 వేలు ఆర్థిక సహాయం మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి చేతుల మీదుగా ఆమె కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్డి యువజన సంక్షేమ సంఘం అధ్యక్షుడు బొబ్బిలి శివశంకర్‌రెడ్డి, వార్డు కౌన్సిలర్ జమాండ్ల జయమ్మ శ్రీనివాసరెడ్డి, యువజన సంక్షేమ సంఘం నాయకులు తోకల నరేందర్‌రెడ్డి, ముప్ప శ్రీనివాసరెడ్డి, తోకల సత్తిరెడ్డి, వరకాంతం భాస్కర్‌రెడ్డి, దేవిరెడ్డి ముత్యంరెడ్డి, బొబ్బిలి రామిరెడ్డి, కళ్లెం మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బిజెపిలో చేరిన మాజీ జడ్పీటీసి

చిట్యాల, అక్టోబర్ 19 ప్రభాతవార్త మాజీ జడ్పీటీసి, చిట్యాల మున్సిపల్ 1వ వార్డు కౌన్సిలర్ శేపూరి రవీందర్ ఢిల్లీ బిజెపి కేంద్ర కార్యాలయంలో భారతీయ జనతా పార్టీలో చేరారు. బుధవారం జరిగిన కార్యక్రమంలో మండలానికి చెందిన పల్లపు బుద్దుడు తదితరులు కలిసి బిజెపిలో చేరారు. ఆయనకు పార్టీ నాయకులు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ప్రభుత్వాసుపత్రికి రిఫ్రిజిరేటర్ అందజేత

చిట్యాల, అక్టోబర్ 19 ప్రభాతవార్త చిట్యాల ప్రభుత్వ ఆసుపత్రికి పట్టణానికి చెందిన ఆర్యవైశ్య సంఘ నాయకులు వల్లాల చంద్రయ్య రిఫ్రిజిరేటర్‌ను అందజేశారు. బుధవారం జరిగిన కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యాధికారి కిరణ్‌కుమార్‌కు రిఫ్రిజిరేటర్‌ను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా చంద్రయ్యను డాక్టర్ కిరణ్ శాలువాతో ఘనంగా సన్మానించారు.

ఆర్టీసి కార్గో సేవలను ఉపయోగించుకోవాలి

చిట్యాల, అక్టోబర్ 19 ప్రభాతవార్త ఆర్టీసి సేవలపై అందరూ సద్వినియోగపర్చుకోవాలని నల్లగొండ, మహబూబ్‌నగర్ జిల్లాల అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ గిరిబాబు అన్నారు. కార్గో సేవలను మరింత విస్తరించేందుకు ప్రతి మండల కేంద్రంలో కార్గో సేవల కేంద్రాలను ప్రారంభించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. హైద్రాబాద్‌లో 44 నూతన సెంటర్లను ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నార్కెట్‌పల్లి డిపో మేనేజర్ నాగశ్రీ, శ్యామ్, యాదయ్య, సత్తయ్య, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ఆరెకంటి నర్సమ్మ కుటుంబానికి ఆర్థిక సహాయం

చింతపల్లి అక్టోబర్ 19 ప్రభాతవార్త

చింతపల్లి మండలపరిధిలోని ఇంజమూరు గ్రామానికి చెందిన నిరుపేద అయిన ఆరెకంటి నర్సమ్మ ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న పగడాల కనకయ్య ఫౌండేషన్ చైర్మన్ పగడాల ముత్తు నర్సమ్మ అంత్యక్రియల కోసం బుధవారం వారి కుటుంబానికి రూ.10 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నర్సమ్మ కుటుంబ సభ్యులు పగడాల ముత్తుకు కృతజ్ఞతలు తెలియజేశారు. వీరి వెంట రాజు, లక్ష్మణ్, కిషన్, శ్రీను తదితరులున్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం

చిట్యాల,అక్టోబర్ 19, ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం స్థానిక ముప్ప మల్లారెడ్డి ఫంక్షన్ హాల్‌లో డిసిసి ప్రధాన కార్యదర్శి పాకాల దేవదాసు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిసిసి జిల్లా అధ్యక్షుడు కేతావత్ శంకర్‌నాయక్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి దుబ్బాక నరసింహారెడ్డి, కొండేటి మల్లయ్య, సుంకరబోయిన నరసింహ యాదవ్, అల్లం ప్రభాకర్‌రెడ్డిలు హాజరై మాట్లాడారు. రాబోయే రోజుల్లో పార్టీ బలోపేతం కోసం, మునుగోడు అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ విజయం కోసం పనిచేయాలని, రాష్ట్రంలో, దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనర్సింహ, పార్టీ ముఖ్య నాయకులు మేడిశెట్టి ఉమాశంకర్, ఏనుగు అంజిరెడ్డి, దుబ్బాక శోభ వెంకటరెడ్డి, సామిడి మోహన్‌రెడ్డి, వెంకటేష్, మండలంలోని అన్ని గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు హాజరయ్యారు.

గ్రూప్ యాక్సిడెంట్ పాలసీని వినియోగించుకోండి

తిరుమలగిరి అక్టోబర్ 19 ప్రభాతవార్త పోస్టాఫీస్ నుండి చేస్తున్న గ్రూప్ యాక్సిడెంట్ పాలసీని ప్రజలు వినియోగించుకోవాలని ఈస్ట్‌జోన్ అధికారి జి.సురేష్‌గౌడ్ చెప్పారు. బుధవారం మండలకేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో ఈ పాలసిని వినయోగదారులతో చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోస్టాఫీస్ నూతనంగా తీసుకున్న నూతన సామాహిక పాలసిని 18 సంవత్సరాల నుండి 65 సంవత్సరాలు ఉన్న ప్రతి ఒక ్కరు రూ.399లతో రూ.10 లక్షల బీమా సౌకర్యం పొందవచ ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంవో వెంకన ్న, ఎస్‌పిఎం ఉప్పలయ్య, బిపిఎం చైతన్యభార్గవ్, వంశుద్దీన్,యాదగిరి, స్రవంతి, పవన్, క్రాంతికుమార్, సతీష్, పాషా, వేణు తదితరులు పాల్గొనా ్నరు.

రెండవ విడత గొర్రెల పథకానికి నగదు ఇవ్వాలి

తిరుమలగిరి అక్టోబర్ 19 ప్రభాతవార్త రాష్ట్ర ప్రభుత్వం గొర్రెల పెంపకందారులకు రెండవ విడత గొర్రెల పథకంలో నగదు అందించాలని గొర్రెల, మేకలపెంపకందార్ల జిల్లా అధ్యక్షుడు కడెం లింగయ్య డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని వెలిశాల గ్రామంలో ఆ సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 50 సంవత్సరాలు నిండిన ప్రతి గొర్రెల కాపరికి రూ.5వేల చొప్పున వృద్ధాప్య పింఛన్ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కడారిలింగయ్య, మండల కార్యదర్శి ఎల్లెంల అశోక్, మధు, యాకయ్య, మల్లేష్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

నేరేడుచర్లలో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయాలి

నేరేడుచర్లరూరల్ అక్టోబర్ 19 ప్రభాతవార్త నేరేడుచర్ల మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో మూత్ర పిండాలు వైఫల్యం అయిన వారికోసం డయాలసిస్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని డయాలసిస్‌తో ఇబ్బంది పడుతున్న నారాయణరెడ్డి, కృష్ణయ్య, జానిమియాతదితరులు కోరుతున్నారు. నేరేడుచర్ల, పాలకీడు, గరిడేపల్లి తదితర మండలాలకు చెందిన డయాలసిస్ రోగులుదూరం వెళ్లలేక ఇబ్బందులు పడుతున్నారని వెంటనే నేరేడుచర్ల ప్రాథమిక ఆరోగ ్యకేంద్రంలో ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. మిర్యాలగూడ తదితర డయాలసిస్ కేంద్రాలలో 24 గంటలు రోగులకు డయాలసిస్ చేస్తున్నారని దీని వలన ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. రాత్రిపూట డయాలసిస్ చేయడం వలన రవాణా సౌకర్యం లేక ఇబ్బందులకు గురవుతున్నారని, మరొక సెంటర్‌ను నేరేడుచర్లలో ఏర్పాటు చేసినట్లయితే డయాలసిస్ రోగుల ఇ బ ్బందులు తొలగిపోతాయన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వైద్య ఆరోగ్యశాఖను సమర్ధవంతంగా నిర్వహిస్తూ ప్రజలకు వైద్యాన్ని అన్ని విషయాల్లో అందుబాటులోకి తెచ్చిందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్, ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావులు దృష్టి సారించి నేరేడుచర్లలో డయాలసిస్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని కోరారు.

ప్రజా సంక్షేమం కోసమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి

– మంత్రి కె.హరీష్‌రావు

చింతపల్లి అక్టోబర్ 19 ప్రభాతవార్త ప్రజా సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అహర్నిశలు కృషి చేసు ్తందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి,ఆర్థికశాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు, మాజీ ఎంఎల్‌సి కర్నె ప్రభాకర్‌లు అన్నారు. బుధవారం మర్రిగూడ మండ లంలోని విజయగార్డెన్‌లో ఏర్పాటు చేసిన టిఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశానికి హాజరై కార్యకర్తల సమావే శం నిర్వహించారు. ఈ సందర్భంగా నాంపల్లి, మర్రిగూడ వివిధ మండలాల నుండి హరీష్‌రావు సమక్షంలో సు మారు 1,000 మంది కార్యకర్తలు టిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమ ం త్రి కెసిఆర్ తెలంగాణ రా ష్ట్ర అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని, దేశంలో ఎక్కడా అమలు చేయని సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలోనే ప్రవేశపెట్టి దేశంలోనే అన్ని రా ష్ట్రాలకు ఆదర్శంగా ముఖ్యమంత్రి కెసిఆర్ నిలిచారని వారు వ్యాఖ్యానించారు. ఏనాడు మునుగోడు అభివృద్ధిని కాంక్షించని కాంట్రాక్టర్ రాజగోపాల్‌రెడ్డి ఎమ్మెల్యేగా ఉండి ప్రజలను విస ్మరించారని, వారి స్వార్థ ప్రయోజనాల కోసం కాంగ్రెస్ పార్టీని వీడి బిజెపిలో చేరారని, డబ్బులతో ఓట్లను కొనుగోలు చేయాలని చూడటం సమంజసం కాదన్నారు. ప్రజలకు సేవ చేయాలని ఎన్నికలలో ఓట్లు వేసిన ప్రజలను మరోసారి డబ్బు, మద్యంతో ఓట్లను కొనగోలు చేయాలని చూస్తున్నారని వారికి మునుగోడు ప్రజలు తగిన బుద్ధి చెప్పాలన్నారు. తెలంగాణపై నరేంద్ర మోడీ సవతి తల్లి ప్రేమను కనబరుస్తున్నారని వారు ఆరోపించారు. మునుగోడు ప్రాంతం మరింత అభివృద్ధి కావాలంటే ముఖ్యమంత్రి కెసిఆర్ చూపించిన అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కార్యకర్తలకు సూచించారు. రాష్ట్రంలో ప్రవేశ పెడుతున్న అభివృద్ధి పథకాలే ప్రజలకు శ్రీరామరక్ష అని అన్నారు. ప్రజల దీవెనలు మరోసారి టిఆర్ఎస్ అభ్యర్థిని అందించి గెలిపించాలన్నారు. మునుగోడు ప్రజల ఆశీస్సులు అందించి ముఖ్యమంత్రి కెసిఆర్‌కు అండగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో వీరి వెంట మర్రిగూడ జడ్పిటిసి పాశం సురేందర్‌రెడ్డి, వేనేపల్లి వెంకటేశ్వరరావు, మాల్ మార్కెట్ కమిటి చైర్మన్ దండు జగదీశ్వర్, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకటరెడ్డి, పద్మ దేవేందర్‌రెడ్డి, మర్రిగూడ సర్పంచ్ యాదయ్య, పలు గ్రామశాఖల అధ్యక్ష, కార్యదర్శులు, పొనుగోటి అంజన్‌రావు, ముఖ్య జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తండాలను గ్రామపంచాయితీలుగా తీర్చిదిద్దిన టిఆర్ఎస్

మర్రిగూడ, అక్టోబర్ 19 ప్రభాతవార్త గిరిజనుల అభివృద్ధి కోసం తండాలను ప్రత్యేక గ్రామపంచాయితీలుగా తీర్చిదిద్దినది రాష్ట్ర వైద్య ఆరోగ్య, ఆర్థికశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో భాగంగా అభ్యర్థి గెలుపు కోసం బుధవారం మండలంలోని రాజపేట తండాలో గిరిజనులతో సమావేశమై మాట్లాడారు. నడమంత్రపు ఎన్నికలు రావడమనేది రాజగోపాల్‌రెడ్డి రాజీనామాతో ప్రజలకు ఒరిగేదేమీ లేదన్నారు. ఎమ్మెల్యేగా ఉంటూ గత మూడున్నర సంవత్సరాలుగా నియోజకవర్గ ప్రజలకు ఒక్కసారైనా అభివృది ్ధ విషయంలో గ్రామాల్లో తిరిగిన దాఖలాలు లేవన్నారు. తన అవసరాల కోసం రూ. 18 వేల కోట్ల కాంట్రాక్టుల కోసం రాజీనామా చేసి బిజెపితో కలిశారన్నారు. టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను

సీతాఫలం...మంచి మధురం...ఆరోగ్యం పదిలం

శాలిగౌరారం, అక్టోబర్ 19 ప్రభాతవార్త పండులో రారాజు సీతాఫలం మార్కెట్‌లోకి రానే వచ్చింది. మెండుగా ఔషధ గుణాలు ఉండే ఈ పండు కూడా ఇప్పుడు ఖరీదైపోయింది. చలికాలం ప్రారంభంలో విరివిగా లభించే సీతాఫలం చక్కటి రూపమివ్వడమే కాదు దీనిలో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. చలికాలం ప్రారంభంలో దసరా, దీపావళి సీజన్‌లో సీతాఫలాలు విరివిగా లభిస్తాయి. అడవులు, బీడు భూముల్లో గుట్టలలో పెరట్లో ఎక్కడైనా సరే ఈ చెట్టు పెరుగుతాయి. పోషక విలువలు అధికంగా ఉండే పండ్లలో సీతాఫలం ఒకటి. ఇది తిన్న వెంటనే శక్తిని ఇస్తుంది. ఈ పండు ఆరోగ్యానికి మేలు చేసే అనేక ఔషధ గుణాలు ఉన్నాయి. పల్లెటూళ్లలో పెరిగిన వారు సీతాఫలాలను మగ్గబెట్టుకుని తిన్న రోజులను ఎప్పటికీ మర్చిపోలేరు. ఇక లక్కీగా చెట్టు మీద పండిన సీతాఫలం తింటే ఆ రుచిని మాటల్లో వర్ణించలేము. సీతాఫలంలో పోషక విలువలు అధికం. కస్టర్డ్ యాపిల్ అని పిలిచే సీతాఫలంలో ఐరన్, ఫాస్పరస్, మెగ్నీషియంతో పాటు విటమిన్ సి సమృద్ధిగా లభిస్తాయి. వంద గ్రాముల సీతాఫలంలో 68.6 గ్రాముల తేమ, 1.6 గ్రాముల కొవ్వు, 26.2 గ్రాముల కార్బోహైడ్రేట్లు, 2.4 గ్రాముల పీచు పదార్థాలు ఉంటాయి. కాల్షియం, థయమిన్, రైబోఫ్లేవిన్, నియాసిన్ కూడా అందులో ఉంటాయి. గ్రామీణ ప్రాంతాల్లో వీటిని సేకరించి పట్టణాల్లో రోడ్ల వెంట విక్రయిస్తున్నారు. కానీ అడవులు తరిగిపోవడం, కోతుల బెడద కారణంగా వీటి రేటు ఎక్కువగా ఉంటుంది. అంతే కాకుండా రూ. 100లకు 15 పండ్లుగా ఇస్తుంటారు. గంప లెక్క అయితే రూ. 500లకు అమ్ముతుంటారు. విడివిడిగా అయితే రూ. 10లకు ఒక్కటిగా అమ్ముతుంటారు. కాకపోతే షుగర్ పేషెంట్లు ఈ ఫలం తీసుకోవద్దంటున్నారు డాక్టర్లు.

సీతాఫలంతో ఉపశమనం: వెంకన్న, వైద్యాధికారి, శాలిగౌరారం

సీతాఫలం తినడం ద్వారా ఒత్తిడి నుండి ఉపశమనం లభిస్తుంది. ఇన్ఫెక్షన్లు దరి చేరవు. గాయాలు కూడా త్వరగా మానుతాయి. మలబద్ధకం తగ్గుతుంది. ఇవి చలువ చేస్తాయి. కాబట్టి సీజన్‌లో రోజూ వీటిని తినడం వల్ల కడుపులో మంట తగ్గుతుంది. జీర్ణశక్తి పెంపొందుతుంది. ఎముకలు దృఢంగా మారుతాయి. కండరాలు, నరాల బలహీనత ను అధిగమించడానికి సీతాఫలం తోడ్పడుతుంది.

టిఆర్ఎస్ గెలుపు ఖాయం

నాంపల్లి, అక్టోబర్ 19 ప్రభాతవార్త

మునుగోడు ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయమని టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. బుధవారం మండలంలోని గానుగపల్లి, మహ్మదాపురం, గట్లమల్లేపల్లి, తుమ్మలపల్లి, రేవళి, సుంకిశాల, ముష్టిపల్లి, రాజ్యాతండా గ్రామాల్లో ఉప ఎన్నికల ప్రచారంలో పాల్గొని ఆయన మాట్లాడారు. నవంబర్ 3న జరగనున్న మునుగోడు ఉప ఎన్నికల్లో కాంట్రాక్టుల కోసం కక్కుర్తి పడి బిజెపిలో చేరి మునుగోడు నియోజకవర్గ ప్రజలను మోసం చేసిన కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి ఉప ఎన్నికల్లో ఓటర్లు తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఉప ఎన్నికల్లో గెలిచేందుకు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి బరితెగింపునకు పాల్పడుతున్నారని విమర్శించారు. మునుగోడు ఉప ఎన్నికల్లో గెలిచేందుకు రూ. 500 కోట్లు ఖర్చు చేస్తానని రాజగోపాల్‌రెడ్డి బిజెపి పెద్దలకు చెప్పినట్లు సమాచారం ఉందన్నారు. బిజెపి ఎంత ఖర్చు పెట్టినా గెలవదన్నారు. మునుగోడులో టిఆర్ఎస్ గెలవడం ఖాయమన్నారు. రెండు, మూడు స్థానాల కోసం బిజెపి, కాంగ్రెస్ మధ్య గట్టి పోటీ ఉందన్నారు. టిఆర్ఎస్ సర్కారు ప్రవేశపెట్టి పకడ్బందీగా అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించి చైతన్యపరచాలని పార్టీ శ్రేణులకు ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్‌రెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, కమ్యూనిస్టు నాయకులు జూలకంటి రంగారెడ్డి, ఉజ్జిని యాదగిరిరావు, నెల్లికంటి సత్యం, నడిపల్లి దివాకర్‌రావు, ఏడుదొడ్ల రవీందర్‌రెడ్డి, కంకణాల వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బిసి కులాల అభివృద్ధి కెసిఆర్‌తోనే సాధ్యం

మునుగోడు, అక్టోబర్ 19 ప్రభాతవార్త

బిసి కులాల అభివృద్ధి సిఎం కెసిఆర్‌తోనే సాధ్యమని ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని పలివెల గ్రామంలో జరిగిన రజకుల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రజకులను అన్ని విధాలుగా ఆదుకుంటుందన్నారు. అదే విధంగా గతంలో ఎన్నడూ లేని విధంగా రజకులకు 250 యూనిట్లు ఉచిత విద్యుత్ మంజూరు చేసిందన్నారు. తెలంగాణ రజక సొసైటీల రాష్ట్ర అధ్యక్షుడు అక్కనపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ 50 సంవత్సరాలు నిండిన రజకులందరికీ ఆసరా ఫించన్ ఇవ్వాలన్నారు. ప్రతి గ్రామంలో ధోభిఘాట్లు, ఇస్త్రీ పెట్టెలు, ప్రతి సొసైటీకి 90 శాతం సబ్సిడీతో రుణాలు వచ్చే విధంగా కృషి చేస్తానని వారన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఆనగంటి కృష్ణ, రజక సంఘం అధ్యక్షుడు ఆనగంటి శంకర్, ప్రధాన కార్యదర్శి ఆనగంటి శేఖర్, బాసరాజు భిక్షం, బాసరాజు అంజయ్య, బాసర సత్తయ్య, పగిళ్ల వెంకటయ్య, పగిళ్ల గోపాలు తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ ప్రజలపై చిన్న చూపు చూస్తున్న టిఆర్ఎస్

మర్రిగూడ, అక్టోబర్ 19 ప్రభాతవార్త

నియోజకవర్గ ప్రజల పట్ల చిన్న చూపు చూస్తున్న టిఆర్ఎస్ పార్టీ ఉప ఎన్నికల్లో ఓడించాలని టిటిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నియోజకవర్గ ఇంచార్జి జక్కలి ఐలయ్యయాదవ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుపర్చడంలో పూర్తిగా విఫలమైందన్నారు. చర్లగూడెం ప్రాజెక్టును రెండున్నర సంవత్సరాల్లో పూర్తి చేస్తామని ఎనిమిది సంవత్సరాలు గడుస్తున్నా కనీసం భూనిర్వాసితులకు పరిహారం కూడా ఇవ్వలేదన్నారు. ఈ ప్రాజెక్టు పనులు ప్రారంభించిన సంవత్సరం తరువాత శంఖుస్థాపన చేసిన కాళేశ్వరం ప్రాజెక్టుకు రూ. 80 వేల కోట్లు ఖర్చు చేసి ప్రాజెక్టును పూర్తి చేశారని, మునుగోడు పట్ల వివక్షత స్పష్టంగా తెలియజేస్తుందన్నారు. మునుగోడు నియోజకవర్గంలో ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాల ఏర్పాటుకు నోచుకోలేదన్నారు. నియోజకవర్గంలోని రోడ్లన్నీ అస్తవ్యస్తంగా ఉన్నా కనీసం మరమ్మత్తులు కూడా చేయించడం లేదని విమర్శించారు. ఉప ఎన్నికలు వచ్చాయని నేడు కెసిఆర్, కెటిఆర్‌లు నియోజకవర్గాన్ని దత్తత తీసుకుంటామని చెప్పి ప్రజలను మోసం చేయడానికి ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని, ఈ ప్రాంత ప్రజల పట్ల ప్రభుత్వం వివక్షత చూపుతుందన్నారు. టిడిపి హయాంలోనే ఫ్లోరిన్ ప్రాంతమైన మునుగోడు నియోజకవర్గంతో పాటు ఉమ్మడి నల్లగొండ జిల్లాకు కృష్ణా జలాలను తాగు నీరుగా ప్రజలకు ఇచ్చింది నాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. నేడు టిఆర్ఎస్ ప్రభుత్వం తాగు నీరు ఇచ్చామని గొప్పలు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. టిడిపి హయాంలో చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ రాబోయే రోజుల్లో టిడిపిని బలోపేతం చేయడం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు దోమల వెంకన్న, పగడాల లింగయ్య, ముద్దం శ్రీనివాస్‌గౌడ్, పుప్పాల యాదయ్య, కాసర్ల అంజయ్య, కొట్టం జంగయ్య, సత్యనారాయణరెడ్డి, షరీపుద్దీన్, గణేష్, బ్రహ్మచారి, వెంకటరమణ, జగన్, బూరెల మల్లేష్, నాగరాజు, పవన్, శ్రీను, చందర్, శ్రీనివాసరావు, భూపతయ్య తదితరులు పాల్గొన్నారు.

మహిళ అదృశ్యం

మిర్యాలగూడ క్రైం, అక్టోబర్ 19 ప్రభాతవార్త

ఈనెల 16న కూలి పనుల కోసమని మిర్యాలగూడకు వచ్చిన మహిళ అదృశ్యమైనట్లు మిర్యాలగూడ టూటౌన్ పోలీసులు పేర్కొన్నారు. ఎస్ఐ కృష్ణయ్య తెలిపిన వివరాల ప్రకారం తిరుమలగిరి(సాగర్) మండలం మేగ్యాతండాకి చెందిన పానుగోతు అకిల(28) 16న కూలీ పనుల కోసం మిర్యాలగూకు వచ్చిందని, 28 ఏండ్ల వయస్సు ఉన్న మహిళకు భర్త రమేష్‌తో పాటు మూడేళ్ల బాబు, 16 నెలల వయస్సు కలిగిన కుమార్తె ఉన్నారు. మహిళ అచూకీ తెలిపిన వారు వివరాలకు సెల్: 9440731986, 81865497కు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ కోరారు.

గుర్తు తెలియని యువకుని మృతదేహం లభ్యం

పాలకవీడు, అక్టోబర్ 19 ప్రభాతవార్త

మండల పరిధిలోని శూన్యపహాడ్ సమీపంలోని మూసీ వాగులో బుధవారం గుర్తు తెలియని మృతదేహం లభ్యమైనట్లు ఎస్ఐ సైదులుగౌడ్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం భారీ వర్షాల నేపథ్యంలో గత కొన్ని రోజులుగా మూసీ ఉధృతంగా ప్రవహిస్తుందని, మూసీ వాగు ప్రవాహంలో గుర్తు తెలియని యువకుని మృతదేహం లభ్యమైందన్నారు. మృతుడు సుమారు 25 సంవత్సరాల వయస్సు కలిగి ఉంటాడని, బ్లూ టీ షర్టు, లైట్ బ్లాక్ కలర్ ప్యాంటు వేసుకుని ఉన్నాడన్నారు. మృతుడి వివరాలు తెలిసినట్లయితే 83329 01548 నెంబర్‌కు సమాచారం ఇవ్వాలన్నారు.

పంచారామ క్షేత్రాలకు ప్రత్యేక బస్సు సర్వీస్‌లు

కోదాడ రూరల్, అక్టోబర్ 19 ప్రభాతవార్త

కార్తీక మాసంలో ప్రతి సోమవారం పంచారామ శివ క్షేత్రాల దర్శనానికి భక్తుల కొరకు కోదాడ ఆర్టీసి డిపో నుండి ప్రత్యే బస్సు సర్వీస్‌లను నడపనున్నట్లు అసిస్టెంట్ మేనేజర్ సైదులు తెలిపారు. బుధవారం ఆర్టీసి బస్టాండ్‌లో పంచారామ క్షేత్రాల దర్శనానికి సంబంధించిన కరపత్రాలను సిబ్బందితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 30, నవంబర్ 6, 13, 20వ తేదీలలో పంచారామాలకు ప్రత్యేక బస్సులు బయలుదేరుతాయని తెలిపారు. కార్తీక మాసంలో ప్రతి ఆదివారం రాత్రి 9 గంటలకు కోదాడ బస్టాండ్ నుండి బస్సులు బయలుదేరి మరుసటి రోజు సోమవారం పంచారామాలు అమరావతి, భీమవరం, పాలకొల్లు, ద్రాక్షారామం, సామర్లకోట శివ క్షేత్రాల దర్శనం చేయించి తిరిగి మంగళవారం ఉదయం కోదాడ చేరుకుంటాయని తెలిపారు. ఎక్స్‌ప్రెస్ చార్జీలు పెద్దలకు రూ. 1550, పిల్లలకు రూ. 800, డీలక్స్ చార్జీలు పెద్దలకు రూ. 1660, పిల్లలకు రూ. 850, సూపర్ లగ్జరీ చార్జీలు పెద్దలకు రూ. 1940, పిల్లలకు రూ. 1000 చార్జీ ఉంటుందని తెలిపారు. బస్సుకు సరిపడా ప్రయాణీకులు ఉంటే కార్తీక మాసంలో ఏ రోజైనా ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేస్తామన్నారు. అయ్యప్ప భక్తుల కొరకు శబరిమలైకు ఆర్టీసి బస్సులను అద్దెకు ఇవ్వనున్నట్లు తెలిపారు. భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వివరాలకు డిపో మేనేజర్ 9959226307, 7989225791, 7382833498, 9346421327 నెంబర్లతో పాటు ఆర్టీసి కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

దళిత కుటుంబాలపై అధికారుల దాడులు హేయమైన చర్య

అడ్డగూడూర్, అక్టోబర్ 19 ప్రభాతవార్త :

మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో విద్యుత్, విజిలెన్స్ అధికారులు దళితులను టార్గెట్ చేసి మీకు విద్యుత్ మీటర్లు కావాల అని మాయ మాటలు చెప్పి నిరక్షరాస్యులతో వేలి ముద్రలు, సంతకాలు చేయించుకుని తిరిగి మీపై కేసులు నమోదయ్యాయని వేధిస్తున్నారు. బాధితులు అయోమయానికి గురై మీటర్ ఇస్తానని చెప్పి కరెంటు ఉద్యోగులు మాకు తెలియకుండా మాపై కేసులు నమోదు చేయడం సరికాదని మీటర్లు పెట్టుకోమంటే పెట్టుకుంటాం తప్ప ఈ విదంగా కేసులు నమోదు చేసి బాదపెట్టడం సరికాదన్నారు. కోటమర్తి గ్రామంలో సుమారు 15 మందిపై కేసులు నమోదు చేసి ఇండ్లపై విద్యుత్ లైన్‌లను తొలగిస్తు వేదింపులకు గురిచేస్తున్నారన్నారు. వెంటనే కేసులను ఉపసంహరించుకోవాలని గ్రామస్తులు కోరారు. ప్రజాప్రతినిదులు స్పందించి దళితవాడల్లోని ఎస్సిలపై నమోదైన కేసులను తొలగించే విధంగా చర్యలు చేపట్టాలని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.

ఏఐటియుసి మహాసభలను జయప్రదం చేయండి

భూదాన్‌పోచంపల్లి, అక్టోబర్ 19 ప్రభాతవార్త :

ఈ నెల 21న ఆలేరులో జరిగే ఏఐటియుసి జిల్లా రెండవ మహాసభను జయప్రదం చేయాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి.ఇమ్రాన్ అన్నారు. బుధవారం పురపాలక కేంద్రంలోని తాపిసంఘ భవనంలో ఏర్పాటు చేసిన ఏఐటియుసి పోచంపల్లి 3వ మహాసభలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ పోరాటాల ద్వారా సాధించుకున్న కార్మిక హక్కులు, చట్టాలను నేటి ప్రభుత్వాలు తుంగలో తొక్కి పెట్టుబడిదారులకు, కార్పోరేట్ శక్తులకు అనుకూలంగా మారుస్తున్నాయన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఏఐటియుసి కార్మికుల పక్షాన పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాన కార్మిక సంఘం మండల అధ్యక్షులు చేరాల నర్సింహ, ప్రధాన కార్యదర్శి కొండమడుగు బాలయ్య, చెరుకు నర్సింహ, పొన్నమోని సహదేవ్, నాగేష్, గణేష్, మల్లేశ్, రాంచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రమాద బాధితులకు అర్థిక సహాయం: కౌన్సిలర్ స్రవంతిశ్రీనివాస్‌రావు

మిర్యాలగూడ అర్బన్, అక్టోబర్ 19 ప్రభాతవార్త

ఇటీవల రోడ్డు ప్రమాదంలో కాలువిరిగి ప్రభుత్వ అసుపత్రిలో చికిత్స పొందుతున్న మల్లిఖార్జున్, కొల్లి యాదమ్మలను బుధవారం 6వ వార్డు కౌన్సిలర్ సాధినేని స్రవంతిశ్రీనివాస్‌రావు పరామర్శించారు. అనంతరం ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకొని బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు. అనంతరం బాధితులకు ఒక్కొక్కరికి రూ.2వేల చొప్పున అర్థిక సహాయం అందజేశారు.

పేద విద్యార్థికి అర్థిక సహాయం

మిర్యాలగూడ క్రైం, అక్టోబర్ 19 ప్రభాతవార్త

ఇంటర్ చదువుతున్న పేద విద్యార్థి ఎస్కె సుమాన్‌కు మినే న్సోటా ఏరియా తెలంగాణ అసోసియేషన్ ప్రతినిధులు కొప్పుల ప్రణీత్‌రెడ్డి, రేగట్టె సొమ్యారెడ్డిలు రూ.30వేల అర్థిక సహాయాన్ని అందజేశారు. బుధవారం పట్టణంలోని అరోరా కళాశాలలో జరిగిన కార్యక్రమంలో మన మిర్యాలగూడ అర్గనైజేషన్ ప్రతినిధులు హెన్రీమోసెస్, పవన్‌కుమార్‌లు విద్యార్థి కుటుంబ సభ్యులకు నగదును అందజేశారు. విద్యార్థి ఉన్నత చదువులకు భవిష్యత్‌లో తమవంతు అర్థిక చేయూతనందిస్తామని దాతలు పేర్కొన్నారు. పేద విద్యార్థి చదువుకు అర్థిక భరోసా కలిస్తించిన దాతలకు మన్నెం శ్రీధర్‌రెడ్డి, మనోహర్, అవుల రమేష్‌నాయుడు తదితరులు కృతజ్ఞలు తెలిపారు.

సైబర్ నేరాలపై అవగాహన

నడిగూడెం, అక్టోబర్ 19 ప్రభాతవార్త

స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో బుధవారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఎస్ఐ ఎం. ఏడుకొండలు మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల ప్రతి విద్యార్థి అవగాహన కలిగి ఉండాలన్నారు. నేరాలు ఏ విధంగా జరుగుతున్నాయో వివరించారు. సెల్‌ఫోన్ వాడకంతో కలిగే అనర్థాలను తెలియజేశారు. నేటి యువత చెడు వ్యసనాల బారిన పడకుండా ఉండాలన్నారు. గురుకుల పాఠశాల విద్యార్థులు విద్యాలయాల్లో కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని అనుకున్న లక్ష్యాలను సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సిహెచ్. ధనవిజయలక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్స్ ఎ. రవికృష్ణ, ఎ. రేణుక, ఎ. వెంకటేశ్వర్లు, ఎం. వసంత, తదితరులు పాల్గొన్నారు.

అట్టహాసంగా రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీలు ప్రారంభం

-33 జిల్లా నుండి 200మంది బాలబాలికలు హాజరు

మిర్యాలగూడ క్రైం, అక్టోబర్ 19 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రస్థాయి అండర్-13 సబ్ జూనియర్ చాంపియన్‌షిప్ బ్యాడ్మింటన్ పోటీలు అట్టహాసంగా బుధవారం మిర్యాలగూడ పట్టణం హౌజింగ్‌బోర్డులో ప్రారంభమయ్యాయి. మూడు రోజుల పాటు నిర్వహించే క్రీడా పోటీలను ఎంఎల్‌సి మంకెన కోటిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, మున్సిపల్‌ఫ్లోర్‌లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్)లు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ 8వ రాష్ట్రస్థాయి అండర్-13 బ్యాడ్మింటన్ సబ్ జూనియర్ చాంపియన్ షిప్ పోటీలకు మిర్యాలగూడ వేదిక కావడం హర్షనీయమన్నారు. జాతీయ ప్రమాణాలతో క్లియోస్పోర్ట్స్ అరేనా నూతన స్టేడియం ఈ ప్రాంత క్రీడాకారులకు అందుబాటులో తేవడం పట్ల నిర్వాహకులను అభినందిస్తూ క్రీడాకారులు జాతీయస్థాయికి ఎదగాలని అకాంక్షించారు. మొదటి రోజు జరిగిన క్వాలిఫైయింగ్ మ్యాచ్‌కి 33 జిల్లాల నుండి 200మంది బాలబాలికలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బ్యాడ్మింటన్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి రంగారావు, కోశాధికారి రంగా శ్రీధర్, కోచ్ రామకృష్ణ, కౌన్సిలర్లు రవినాయక్, దేశిడి శేఖర్‌రెడ్డి, రుణాల్‌రెడ్డి, ఉదయభాస్కర్, బాసాని అలివేలు, బండి యాదగిరిరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్‌రెడ్డి, నాయకులు బాసాని గిరి, మేకల శ్రీనివాస్‌రావు, రిటైర్డ్ ప్రిన్సిపాల్ రవీందర్, ఏచూరి నరహరి, న్యాయవాది ఏచూరి శ్రీనివాస్, క్లియోస్పోర్ట్స్ అరేనా స్టేడియం నిర్వాహకులు ఏచూరి శ్రీహర్ష, నేతి రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వినియోగంతో ప్రాణాంతక క్యాన్సర్ వ్యాధి

మిర్యాలగూడ రూరల్, అక్టోబర్ 19 ప్రభాతవార్త

విచ్చలవిడిగా ప్లాస్టిక్ వినియోగించడంతో ప్రాణాంతక క్యాన్సర్ వ్యాధి బారినపడే ప్రమాదం ఉందని మిర్యాలగూడ కెవిఎం డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ వెంకట రమణ అన్నారు. ప్లాస్టిక్ నిషేదం కోరుతూ బుధవారం కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో క్లీన్ ఇండియా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వాలంటీర్లు పట్టణంలోని అర్టీసిబస్టాండ్, గణేష్ మార్కెట్‌లో రోడ్ల వెంట పేరుకపోయిన ప్లాస్టిక్ కవర్లను తొలగించడంతో పాటు ప్లాస్టిక్‌ను ఉపయోగించడం వలన క్యాన్సర్ బారిన పడుతారని, ప్లాస్టిక్ వ్యర్థాలు భూమిలో కలవడానికి వందల సంవత్సరాలు పడుతుందన్నారు. తదా్వారా వెలువడే విషరసాయనాలు అనేక అనర్థాలకు దారితీస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రోగ్రాం అఫీసర్లు నర్సింగ్ కోటయ్య, ప్రాన్సిస్, బిక్షయ్యగౌడ్, సునంద, స్వప్న, రమేష్, అనిల్, వెంకన్న, కోట్ల కవిత, మున్సిపల్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శ్వేత, శానిటరి ఇన్స్పెక్టర్ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

మునగాల, అక్టోబర్ 19 ప్రభాతవార్త

జిల్లా ఎస్పీ రాజేంద్రప్రసాద్ ఆదేశాల మేరకు సూర్యాపేట డిఎస్పీ నాగభూషణం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, మోడల్ స్కూల్, కస్తూర్బా బాలికల ఉన్నత పాఠశాలలో బుధవారం పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో ఎస్ఐ బాలునాయక్ సహకారంతో సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సైబర్ నేరాలు - ప్రభుత్వ సేవలు మొదలైన అంశాలపై అవగాహన కల్పించారు. ఎలాంటి సైబర్ నేరం జరిగినా ఏ మాత్రం వెనుకాడకుండా పోలీస్ టోల్‌ఫ్రీ నెంబర్ 100 లేదా 1930కు ఫోన్ చేసి సరైన సమయంలో తెలియపరచాలని సూచించారు. ఓటిపి ఫ్రాడ్స్, షీ టీమ్స్, మహిళల భద్రత, డయల్ 100, సోషల్ మీడియా, సెలఫోన్ వలన కలిగే అనర్థాల గురించి, యువత చెడు వ్యసనాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఆట పాటల ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ చిన్న మల్సూరు. షీ టీమ్ ఎస్ఐ పాండునాయక్, హెడ్‌కానిస్టేబుల్ ఎల్లారెడ్డి, మహిళా కానిస్టేబుల్ సాయిజ్యోతి, ప్రధానోపాధ్యాయుడు సీతారామరాజు, ప్రిన్సిపాల్ సాయి ఈశ్వరి, స్పెషల్ ఆఫీసర్ జ్యోతి, ఉపాధ్యాయులు, భోదన, భోదనేతర సిబ్బంది, పోలీస్ సిబ్బంది, కళా బృందం సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థి సింహగర్జనను విజయవంతం చేయాలి

మునగాల, అక్టోబర్ 19 ప్రభాతవార్త

ఈ నెల 22న విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని కోదాడ పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో నిర్వహించే విద్యార్థి సింహగర్జనను విజయవంతం చేయాలని బిసి విద్యార్థి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పోలంపల్లి సుధాకర్‌గౌడ్ పేర్కొన్నారు. బుధవారం ఆయన స్థానికంగా జరిగిన కార్యక్రమంలో సింహగర్జన కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న ఫీజు రీఎంబర్స్‌మెంట్, హాస్టల్ విద్యార్థులకు కాస్మోటిక్ చార్జీలు పెంచాలని, రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలనే డిమాండ్లతో విద్యార్థి సింహ గర్జనను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య ముఖ్య అతిథిగా హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గాలి శ్రీనివాస్‌నాయుడు, పచ్చిపాల రామకృష్ణ, బర్మావత్ సీతారాంసింగ్, తాళ్లపాక ఉదయ్, సురగాని పరశురాం, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

బోద వ్యాధి నివారణకు అందరూ కృషి చేయాలి

అనంతగిరి, అక్టోబర్ 19 ప్రభాతవార్త

బోదకాలు వ్యాధి నివారణకు అందరూ కృషి చేయాలని డిప్యూటీ డిఎంహెచ్‌వో డాక్టర్ నిరంజన్ పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన బోద వ్యాధి నివారణ కోసం నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రెండు సంవత్సరాల వయస్సు పైబడిన వారందరూ డిఇసి, ఆల్బెండజోల్ మాత్రలు మింగడం ద్వారా బోదకాలు వ్యాధి రాకుండా సమాజం నుండి పారదోలడానికి అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ డిఇసి మాత్రలను 2-5 సంవత్సరాల వారికి ఒక మాత్ర, 6-14 సంవత్సరాల వారికి 2 మాత్రలు, 15 సంవత్సరాల వయస్సు పైబడిన వారికి 3 మాత్రలు., రెండు సంవత్సరాలు పైబడిన వారంతా ఒక ఆల్బెండజోల్ మాత్ర వేసుకోవాలన్నారు. రెండేళ్లలోపు వారు, గర్

పార్టీలకు ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పాలి

చిట్యాల రూరల్, అక్టోబర్ 19 ప్రభాతవార్త గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరిస్తున్న టిఆర్ఎస్, ప్రభుత్వ సంస్థలను కార్పోరేట్‌కు దారాదత్తం చేస్తున్న బిజెపి పార్టీలను మునుగోడు ఉప ఎన్నికల్లో ప్రజలందరూ ఓటుతో సరైన బుద్ధి చెప్పాలని కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు నమ్ముల విజయ్‌కుమార్‌గౌడ్ అన్నారు. బుధవారం చిట్యాల పురపాలిక పరిధిలోని ముప్ప మల్లారెడ్డి ఫంక్షన్ హాల్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనానికి మండలంలోని గుండ్రాంపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు నమ్ముల విజయ్‌కుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సమ్మేళనానికి పార్టీ జిల్లా అధ్యక్షుడు కేతావత్ శంకర్‌నాయక్, టిపిసిసి అధికార ప్రతినిధి దుబ్బాక నర్సింహారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కొండేటి మల్లయ్య ముఖ్య అతిథులుగా హాజరై దిశానిర్దేశం చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడు ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాల్వాయి స్రవంతిని ఎమ్మెల్యేగా అధిక మెజార్టీతో గెలిపించేలా ప్రచారం ముమ్మరంగా నిర్వహించాలని పేర్కొన్నారు. టిఆర్ఎస్, బిజెపి పార్టీల నాయకులు మద్యం, డబ్బులు పంపిణీ చేసి ప్రలోభాలకు గురి చేసినా ఓటర్లు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసేలా విస్తృతంగా ప్రచారం నిర్వహించాలన్నారు. నాడు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను స్రవంతి తండ్రి పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ ఓటు అభ్యర్థించాలని చెప్పారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి పోకల దేవదాను, మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీ నర్సింహ, మాజీ వైస్ ఎంపిపి బండ కిష్టయ్య, నాయకులు బత్తుల మల్లేష్ గౌడ్, అన్నెబోయిన కృష్ణ, బుస్సు మధుసూదన్, మారగోని అంజయ్య, బండ లింగస్వామి, నమ్ముల కిరణ్, నమ్ముల అనిల్, బండ భిక్షం, చెరుకుపల్లి బాబు, బొడిగె అఖిల్, పైళ్ల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

అనంతగిరి, అక్టోబర్ 19 ప్రభాతవార్త గుర్తు తెలియని మహిళ మృతదేహం బుధవారం అనంతగిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని తమ్మరబండపాలెం గ్రామంలోని వాగులో లభ్యమైనట్లు ఎస్ఐ కె. సత్యనారాయణగౌడ్ తెలిపారు. సుమారు 40-50 సంవత్సరాల వయస్సు గల మహిళ మృతదేహం తమ్మర వాగులో కొట్టుకువచ్చి తూములకు అడ్డు చిక్కుకుని ఉందన్నారు. మూడు రోజుల క్రితం వాగులో పడి ఉండవచ్చని, మృతురాలు ఆకుపచ్చ రంగు జాకెట్, తెలుపు రంగు లంగా ధరించి ఉందని, మృతదేహం కుళ్లిన స్థితిలో ఉందన్నారు. వివరాలు తెలిసిన వారు పోలీసులకు సమాచారం అందజేయాలన్నారు.

మద్యాహ్న భోజనం తనిఖీ

నడిగూడెం, అక్టోబర్ 19 ప్రభాతవార్త మండలంలోని చెన్నకేశవాపురం, కరివిరాల ప్రాథమిక పాఠశాలల్లో బుధవారం మద్యాహ్న భోజనాన్ని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు శోభన్‌బాబు, రిసోర్స్‌పర్సన్స్ గునగంటి నర్సింహారావు తనిఖీ చేశారు. మెను సక్రమంగా అమలు చేస్తున్నారా అనే విషయమై ఆరా తీశారు. తొలిమెట్టు అమలు తీరు పరిశీలించారు. తరగతి గదిలో విద్యాభోదనను పరిశీలించి పలు సూచనలిచ్చారు. మండలంలోని వల్లాపురం గ్రామ ప్రాథమిక పాఠశాలలో తరగతి విద్యాభోదనను నోడల్ అధికారి శరత్‌బాబు పరిశీలించి పలు సూచనలిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఆర్‌పి గోవర్ధన్, గురుస్వామి, రామానాయక్, ఉపేందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి డిమాండ్

నడిగూడెం, అక్టోబర్ 19 ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా అధ్యక్షుడు కాసాని కిషోర్ డిమాండ్ చేశారు. మండల కేంద్రమైన నడిగూడెంలో బుధవారం సంఘం ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టిన అనంతరం డిప్యూటీ తహసీల్దార్ జవహర్‌నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కిషోర్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 9 సంవత్సరాల కాలంలో నిరుద్యోగ సమస్యను పరిష్కరించడంలో విఫలమయ్యారన్నారు. ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్‌లను విడుదల చేయాలన్నారు. సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చి ప్రభుత్వ రంగ సంస్థలను అమ్ముతుందని విమర్శించారు. ఉపాధి అవకాశాలను మెరుగుపర్చాలన్నారు. నిరుద్యోగ సమస్య పరిష్కారానికై నవంబర్ 3న జరపతలపెట్టిన పార్లమెంట్ ముట్టడికి ఛలో ఢిల్లీ కార్యక్రమం చేపడుతున్నందున డివైఎఫ్ఐ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల అధ్యక్షుడు కేశగాని భద్రయ్య, బ్రహ్మయ్య, నాగార్జున, ఆంజనేయులు, నవీన్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

ఏఐసీసీ అధ్యక్షునిగా ఖర్గే ఎన్నిక పట్ల హర్షం

చిట్యాల రూరల్, అక్టోబర్ 19 ప్రభాతవార్త

ఆలిండియా కాంగ్రెస్ కమిటీ(ఏఐసీసీ) అధ్యక్షుని ఎన్నికల్లో ఎంపీ మల్లిఖార్జున ఖర్గే ఘన విజయం సాధించడం పట్ల చిట్యాల మండలం పెద్దకాపర్తి కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు నీలకంఠం లింగస్వామి బుధవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.

రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయండి

-పల్లా దేవేందర్‌రెడ్డి రాష్ట్ర కార్యదర్శి పిలుపు రాష్ట్ర మహాసభల వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

నల్లగొండ టౌన్, అక్టోబర్ 19 ప్రభాతవార్త: మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో ఈనెల 28వ తేదీన జరుగుతున్న తెలంగాణ మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మూడో మహాసభలకు ఆసుపత్రి కార్మికులు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఈనెల 28వ తేదీన మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఎస్ఎం కన్వెన్షన్ హాల్ జరిగే తెలంగాణ మెడికల్ కాంట్రాక్టు ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మూడో మహాసభలను విజయవంతం కాంక్షిస్తూ నేడు నల్లగొండ జిల్లా కేంద్ర ఆసుపత్రిలో వాల్ పోస్టర్స్‌ను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు యాదగిరి, విజయ్, శ్రీదేవి, శేషమ్మ, జయమమ, సరిత, ఎల్లమ్మ, నిర్మల, విజయ, మల్లిక, యాదమ్మ, జ్యోతి, శ్యామల, నాగమణి, పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.

నవంబర్ 10 నుండి ఉర్సు ఉత్సవాలు

నల్లగొండ టౌన్, అక్టోబర్ 19 ప్రభాతవార్త:

మైనార్టీ కార్పోరేషన్ ద్వారా నల్లగొండలో హజరత్ ఘర్ ఏర్పాటుకు ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి బుధవారం సయ్యద్‌షా లతీష్ ఉల్లా ఖాద్రి ఉర్సు ఉత్సవాల ఏర్పాట్లపై లతీఫ్ సాబ్ గుట్ట మెట్ల వద్ద సమావేశం ఏర్పాటు చేశారు. నవంబర్ 10వ తేదీ నుండి ప్రారంభమయ్యే ఈ ఉత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహించుటకు గాను అన్ని ఏర్పాట్లన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమీషనర్ కెవి.రమణాచారి, పలువురు మత పెద్దలతో పాటు ఉర్సు కమిటీ వైస్ ప్రెసిడెంట్ సయ్యద్ జాఫర్, స్థానిక కౌన్సిలర్ మారగోని నవీన్‌గౌడ్, వట్టిపల్లి శ్రీనివాస్, మాతంగి సత్యనారాయణ, జమాల్‌ఖాద్రి, వాజిద్, జాహీద్, లతీఫ్, అవేస్‌లతో పాటు వివిధ పార్టీల నేతలు సమావేశంలో పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

మునుగోడు రూరల్, అక్టోబర్ 19 ప్రభాతవార్త:

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని కోతులారం గ్రామానికి చెందిన పలు పార్టీల నాయకులు ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి సమక్షంలో టీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను చూసి ఆకర్షితులై టీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారన్నారు. వారికి పార్టీ కండువాలు కప్పి రాజేశ్వర్‌రెడ్డి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో కందుల నరసింహ, కందుల వెంకటేష్, కందుల శ్రీరాములు ఉన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జాజుల పారిజాత సత్యనారాయణ, కందుల రాజుగౌడ్, గుర్జ నరిసింహగౌడ్, వార్డు సభ్యులు గుండు రవీందర్, బత్తుల రవిగౌడ్, కందుల అనిల్‌గౌడ్, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో కేసిఆర్ ప్రభుత్వానికి ఘోరీ కట్టడం కోసమే రాజగోపాల్‌రెడ్డి రాజీనామా: ఎంపీ ధర్మపురి

చౌటుప్పల్, అక్టోబర్ 19 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో కేసిఆర్ ప్రభుత్వానికి ఘోరీ కట్టేందుకే నేడు మునుగోడులో కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశాడని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ స్పష్టం చేశారు. మునుగోడు ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం చౌటుప్పల్ మున్సిపాలిటీలో ఎమ్మెల్యే అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి గెలుపు కోసం అతడితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అరవింద్ మాట్లాడుతూ సిఎం కేసిఆర్ 2004 నుంచి 2014 వరకు పలుమార్లు ఎందుకు రాజీనామా చేశారన్నారు. మోడీ సర్కార్‌ను తెలంగాణలో తీసుకువచ్చేందుకు రాజగోపాల్‌రెడ్డి రాజీనామా చేశారన్నారు. ఢిల్లీ లిక్కర్ రాణి త్వరలోనే జైలుకు వెళ్లడం ఖాయమన్నారు. కమ్యూనిస్టు పార్టీ లిడర్స్ మంచి వాళ్లు అని, ఇప్పుడు కేసిఆర్‌కు బౌన్సర్లుగా మారారన్నారు. దొరల మీద భూస్వాముల మీద కొట్లాడిన వారు ఎందుకు కేసిఆర్ దొరకి సపోర్టు చేస్తున్నారని పాత కమ్యూనిస్టులు వాపోతున్నారన్నారు. నరేంద్ర మోడీ ఇంటి నిర్మాణానికి ఇస్తున్న నిధులను ఆరోగ్యశ్రీ బీమాకు రూ.ఐదు లక్షలను పంగనామాలు పెడుతుందన్నారు. సర్వశిక్ష అభియాన్, సమగ్ర శిశు అభియాన్ కింద విద్యకు రూ.వెయ్యి కోట్లు ఇస్తే కాళేశ్వరంకు కేటాయించారన్నారు. డోళ్ల మాటలు చెప్పి ప్రజలను మోసం చేస్తున్నాడన్నారు. ఇక టిఆర్ఎస్, కేసిఆర్ మోసపూరిత మాటలను ప్రజలు నమ్మబోరన్నారు. పట్టణంలో ప్రజలు రాజగోపాల్‌రెడ్డికి బ్రహ్మరథం పట్టారు. పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. పెద్ద సంఖ్యలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వ్యక్తిపై దాడి చేసిన కేసులో నిందితుని రిమాండ్

మాడ్గులపల్లి, అక్టోబర్ 19 ప్రభాతవార్త:

ఈనెల 17వ తేదీన మండలంలోని కల్వలపాలెం గ్రామానికి చెందిన కడారి వెంకన్న అనే వ్యక్తిపై అదే గ్రామానికి చెందిన కడారి వెంకన్న అనే వ్యక్తిపై అదే గ్రామానికి చెందిన కమ్మల సైదులు గతంలో ఉన్నటు వంటి భూతగదాలను మనస్సులో ఉంచుకుని పశువులు మేపుతుండగా గొడ్డలితో నరికి గాయపర్చిన కేసులో నిందితుడిని అరెస్టు చేసి బుధవారం కోర్టు ముందు హాజరుపర్చడం జరిగిందని మాడ్గులపల్లి ఎస్ఐ కైగూరి నరేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల ప్రజలు చిన్నచన్ని తగదాలతో ఘర్షణలకు పోకుండా శాంతియుత మార్గంలో సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు.

మిషన్ భగీరథ పైపు లీకేజీ పట్టించుకోని పాలకులు

మాడ్గులపల్లి, అక్టోబర్ 19 ప్రభాతవార్త:

మండలంలోని కల్వలపాలెం గ్రామ పంచాయతీ హరిజన వాడ ప్రధాన వీధిలో మిషన్ భగీరథ పైప్‌లైన్ లీకేజీ అయి త్రాగునీరు వృధాంగా పారుతుండటంతో వీధి బురదమైయమైంది. ఈ విషయాన్ని స్థానిక ప్రజాప్రతినిధులు, మిషన్ భగీరథ పైప్‌లైన్ వేయించి కాంట్రాక్టర్‌కు పలుమార్లు పైపు లీకేజీ విషయం గురించి చెప్పినప్పటికి పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. లీకేజీతో ఏర్పడిన గుంత వల్ల ఈగలు, దోమలు చేరి విష జ్వరాలు వ్యాపించే ప్రమాదం ఉందని ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి పైప్‌లైన్ మరమ్మతుల చేపట్టి లీకేజీ సమస్యను పరిష్కరించాలని కోరారు.

టిఆర్ఎస్ నాయకుల గడప గడపకు ప్రచారం

దేవరకొండ, అక్టోబర్ 19, ప్రభాతవార్త:

నాంపల్లి మండల పరిధిలోని నెమ్లకపాడు, దామెర, నెమర్ల పల్లి, పెద్దాపురం గ్రామాలలో మునుగోడు ఉపఎన్నిక లో భాగంగా టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ దేవరకొండ ఎమ్మెల్యే రామావత్ రవీంద్ర కుమార్ పిలుపుమేరకు టిఆర్ఎస్ రాష్ట్ర నేత, దేవరకొండ పిఎసిఎస్ చైర్మన్ పల్లా ప్రవీణ్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన గడప గడపకు టిఆర్ఎస్ ప్రచార కార్యక్రమం రెండవ రోజు కొనసాగింది, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రబుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్ర ప్రజల అభివృద్ధి కోసం చేపట్టి అమలు చేస్తున్న ఎన్నో సంక్షేమ పథకాలు రైతుబంధు, రైతు బీమా, ఉచిత విద్యుత్, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, పింఛన్లు , పంటలకు గిట్టుబాటు ధర వంటి సంక్షేమ పథకాల గురించి ఓటర్లకు వివరిస్తూ ఓట్లను అభ్యర్థించారు, వ్యవసాయానికి 24 గంటల నిరంతర నాణ్యమైన ఉచిత విద్యుత్ ను అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు, ఆయన వెంట టిఆర్ఎస్వి రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల రాజు, టిఆర్ఎస్ దేవరకొండ పట్టణ ఉపాధ్యక్షులు ఇలియాస్ పటేల్, బొడ్డుపల్లి కృష్ణ, పల్లా శ్రీధర్ రెడ్డి, తదితరులు ఉన్నారు,

ఇండియన్‌పాలిటి:

రాజ్యాంగ ప్రవేశిక:
ప్రవేశిక రాజ్యాంగానికి ఉపోద్ఘాతం, పీఠిక, మాతృక వంటిది.
భారత రాజ్యాంగం ప్రవేశికతో ప్రారంభమవుతుంది.
1946, డిసెంబరు 13న రాజ్యాంగ పరిషత్‌లో జవహర్‌లాల్‌నెహ్రూ ప్రవేశపెట్టిన లక్ష్యాలు ఆశయాల తీర్మానం ప్రవేశికకు మూలాధారం.
భారతదేశ సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక పునాదులను ఆధారం చేసుకుని, భవిష్యత్తులో మన రాజ్యాంగం సాధించాల్సిన లక్ష్యాలు, ఆశయాలను రాజ్యాంగ నిర్మాతలు భారత రాజ్యాంగ పీఠికలో పొందుపరిచారు.

ప్రవేశికకు ప్రేరణ:
అమెరికా రాజ్యాంగం:
రాజ్యాంగ ప్రవేశికను అమెరికా నుంచి గ్రహించారు.. అమెరికా రాజ్యాంగం కూడా ప్రవేశికతోనే మొదలవుతుంది.
ఫ్రెంచి విప్లవం: ప్రవేశికకు మూలాధారమైన స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, న్యాయం అనే భావనలను ఫ్రెంచి విప్లవం నుంచి తీసుకోవడం జరిగింది.
రష్యా విప్లవం: సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయం అనే ఆదర్శాలను రష్యా విప్లవం నుంచి సంగ్రహించాం.
లక్ష్యాల తీర్మానం: జవహర్‌లాల్ నెహ్రూ అందించిన చారిత్రక లక్ష్యాల, ఆశయాల తీర్మానం రాజ్యాంగ రూపకర్తల ప్రవేశికను రూపొందించడంలో దిక్సూచిలా పనిచేసింది.

ప్రవేశిక:
భారతదేశ ప్రజలమైన మేము భారతదేశాన్ని సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా నిర్మించుకోవడానికి పౌరులందరికీ
-సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని
-ఆలోచన, భావప్రకటన, విశ్వాసం, ధర్మం ఆరాధనల్లో స్వాతంత్ర్యాన్ని చేకూర్చడానికి,
-వారందరిలో వ్యక్తి గౌరవాన్ని, జాతి ఐక్యతను, అఖండతను సంరక్షిస్తూ సౌభ్రాతృత్వాన్ని పెంపొందించడానికి సత్యనిష్ఠపూర్వకంగా తీర్మానించుకుని 26, నవంబరు 1949న మన రాజ్యాంగ పరిషత్తులో పరిగ్రహించి, శాసనంగా రూపొందించుక్ను ఈ రాజ్యాంగాన్ని మాకు మేము సమర్పించుకుంటున్నాం..

ప్రవేశిక అర్థవివరణ:
భారత రాజ్యాం ప్రవేశికను నాలుగు విభాగాలుగా విభజించి అధ్యయనం చేయవచ్చు.
1. అధికారానికి మూలం: భారత ప్రజలమైన మేము చిత్తశుద్ధితో ఈ రాజ్యాంగాన్ని రూపొందించి, అంగీకరించి, చట్టరూపంగా మాకు మేము సమర్పించుకుంటున్నాం. దీని ప్రకారం భారత రాజ్యాంగం ప్రజలకు బాధ్యత వహించే వ్యవస్థను రూపొందించింది. అన్ని ప్రభుత్వ వ్యవస్థల అధికారానికి మూలం ప్రజలు.
2. ప్రభుత్వ స్వరూపం: సార్వభౌమ, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్రగా పేర్కొన్నారు.

సార్వభౌమాధికారం:
భారతదేశం 1947, ఆగస్టు 15న సర్వస్వతంత్ర దేశంగా అవతరించింది. దీని ప్రకారం మన దేశ అంతరంగిక వ్యవహారాల్లో ఇతర దేశాలు జోక్యం చేసుకోకూడదు. ప్రపంచ దేశాలతో స్నేహం, శాంతి, విశ్వమానవ సౌభ్రాతృత్వం కోసం ఐక్యరాజ్యసమితిలో మనం సభ్యత్వం తీసుకున్నాం. అంతర్జాతీయ సంస్థల్లో భారతదేశం సభ్యత్వం తీసుకున్నప్పటికీ భారతదేశ సార్వభౌమత్వానికి ఎలాంటి ఆటంకం ఉండదు.
సామ్యవాదం:
1955లో ఆవడి జాతీయ కాంగ్రెస్ సమావేశంలో సామ్యవాద తరహా ప్రజాస్వామ్యం తమ లక్ష్యం అని మన తొలి ప్రధాన మంత్రి జవహర్‌లాల్ నెహ్రూ ప్రకటించారు. ఇందిరాగాంధీ ప్రభుత్వం 1976లో 42వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా ప్రవేశికను సవరించి సామ్యవాద అనే పదాన్ని రాజ్యాంగానికి చేర్చింది. దీనిని సోవియేట్ యూనియన్ నుంచి తీసుకున్నారు. సామ్యవాదం అంటే ఆర్థిక న్యాయాన్ని, సమానత్వాన్ని సాధించి, వనరులను సామాజిక ప్రయోజనాలకు వినియోగించడం.
1982లో సుప్రీంకోర్టు డి.ఎస్.నకార వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో తీర్పుచెబుతూ, ఆర్థిక, సాంఘీక, జీవన ప్రమాణాల అసమానతలను రూపుమాపడం, కార్మికుందరికీ పుట్టినప్పటి నుంచి చనిపోయేంత వరకు సరైన జీవన ప్రమాణాన్ని సమకూర్చడమే సామ్యవాద లక్ష్యం.
లౌకిక:
ఇందిరాగాంధీ ప్రభుత్వం 1976లో 42వ రాజ్యాంగ సరవణ చట్టం ద్వారా లౌకిక అనే పదాన్ని రాజ్యాంగానికి చేర్చింది. ప్రభుత్వ వ్యవహారాల్లో మత ప్రమేయం లేని రాజ్యాన్ని లౌకిక రాజ్యం అంటారు. దీని ప్రకారం రాజ్యానికి అధికార మతం అంటూ ఉండదు. మత వ్యవహారాల్లో రాజ్యం తటస్థంగా ఉంటుంది. ప్రభుత్వ విద్యాలయాలు, ప్రభుత్వ ధనసహాయం పొందే విద్యాలయాల్లో మతబోధన నిషేధం. మనదేశం అనాదికాలం నుంచి మత సామరస్యాన్ని అనుసరిస్తుంది. భారతదేశం బౌద్ధ, జైన మతాలకు పుట్టినిల్లు. విభిన్న మతాలు మనదేశంలో ఉన్నాయి.
ఎస్.ఆర్. బొమ్మై కేసులో సుప్రీంకోర్టు తీర్పునిస్తూ లౌకికతత్వం అనేది భారత రాజ్యాంగ మౌలిక లక్షణమని పేర్కొంది.

ప్రజాస్వామ్యం:
అబ్రహం లింకన్ అభిప్రాయం ప్రకారం ప్రజాస్వామ్యం అంటే ప్రజల చేత, ప్రజల కొరకు, ప్రజల యొక్క ప్రభుత్వం. ఆర్టికల్ 326 ప్రకారం మనదేశంలో 18 ఏళ్ల నిండిన వయోజనులందరికీ కుల, మత, జాతి, వర్గ, లింగ వివక్షతో సంబంధం లేకుండా సార్వత్రిక వయోజన ఓటు హక్కు కల్పించారు. నిర్దష్ట కాల పరిమితిలో ఎన్నికలు నిర్వహించి, ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధుల ద్వారా బాధ్యతాయుతమైన ప్రభుత్వాన్ని ఏర్పాటుచేస్తున్నారు. ఈ ప్రక్రియలో ప్రజల విశ్వాసం మేరకే ప్రభుత్వాల మనుగడ కొనసాగుతుంది. దీనిలో ప్రజలే పాలకులు, ప్రజలే పాలితులు. ప్రజాస్వామ్య ప్రక్రియ ద్వారా ప్రజలు పౌరులుగా ఎదుగుతారు.
1952లో జరిగిన తొలి లోక్‌సభ సార్వత్రిక ఎన్నికల్లో 17.32 కోట్లమంది ఓటర్లు పాల్గొన్నారు. 16వ లోక్‌సభ ఎన్నికల నాటికి వారి సంఖ్య 83 కోట్లకు చేరింది.

గణతంత్ర రాజ్యం:
భారతదేశం 1950, జనవరి 26న గణతంత్ర రాజ్యంగా అవతరించింది. దీని ప్రకారం సర్వోన్నతాధికారం ప్రజలకు, ప్రజలు ఎన్నుకున్న ప్రతినిధులకు ఉంటుంది. రాజ్యాధినేత వారసత్వంగా కాకుండా, నిర్ణీత పదవీ కాలానికి ప్రత్యక్ష లేదా పరోక్ష పద్ధతిలో ఎన్నికవుతారు.

రాజకీయ వ్యవస్థ లక్ష్యాలు:
ప్రజలందరికీ సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని అందించడానికి స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అనే ఆదర్శాలను రాజ్యాంగంలో పొందుపరిచారు. శ్రేయస్సుకు ప్రాధాన్యం ఇవ్వడం వీటి లక్ష్యం.
సామాజిక న్యాయాన్ని సాధించే అంశాలను-ప్రాథమిక హక్కుల్లోనూ, ఆర్థిక న్యాయాన్ని సాధించే అంశాలను -ఆదేశిక సూత్రాల్లోనూ, రాజకీయ న్యాయాన్ని సాధించే అంశాలను ఎన్నికల ప్రక్రియలోనూ పొందుపరిచారు.

చట్టం అమలు తేది:
1949 నవంబరు, 26న రాజ్యాంగాన్ని ఆమోదించటం జరిగింది. కొన్ని అంశాలు నవంబరు 26 నుంచే అమల్లోకి రాగా మిగతావి 1950, జనవరి 26 నుంచి అమల్లోకి వచ్చాయి.

ప్రవేశికలోని ఆదర్శాలు:
స్వేచ్ఛ:
ప్రజాస్వామ్య మూల స్థంబాల్లో స్వేచ్ఛ కీలకమైంది. ప్రతి పౌరుడికి ఆలోచనలో, భావ ప్రకటనలో, విశ్వాసంలో,ఆరాధనలో స్వేచ్ఛ ఉండాలి. స్వేచ్ఛ పరిమితులు, నిర్బంధాలు లేకుండా పరిపూర్ణ వ్యక్తి వికాసానికి అవసరమైన పరిస్థితులను కల్పించడం. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 19లో 6 రకాల స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలను పొందుపరిచారు.
సమానత్వం:
పుట్టుకతో మానవులంతా సమానమే. అన్ని రకాల అసమానతలను, వివక్షలను రద్దు చేసి ప్రతి వ్యక్తి తనను తాను అభివృద్ధి పరచుకోవడానికి అవసరమైన అవకాశాలను కల్పించడమే సమానత్వం.
సౌభ్రాతృత్వం:
సౌభ్రాతృత్వం అంటే సోదర భావం అని అర్థం. పౌరుల మధ్య సంఘీభావం, పరస్పర సోదర భావం, గౌరవ భావం ఉండాలి. 1948, డిసెంబరు 10న ఐరాస విశ్వ మానవ హక్కుల ప్రకటనలో పేర్కొన్న సౌభ్రాతృత్వం భావన ఆధారంగా సార్వజనీన సోదర భావాన్ని పెంపొందించే ఉద్దేశంతో డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ సైభ్రాతృత్వం అనే భావనను ప్రవేశికలో పొందుపరిచాలని ప్రతిపాదించారు. రాజ్యాంగంలోని 4వ భాగంలో ఉన్న ఆదేశిక సూత్రాల్లో ఆర్టికల్ 51 ప్రకారం ప్రపంచ దేశాల మధ్య సౌభ్రాతృత్వాన్ని, స్నేహ భావాన్ని పెంపొందించడానికి కృషి జరుగుతుంది.
జాతీయ ఐక్యత, సమగ్రత:
దేశంలోని ప్రజలు కలిసి ఉండటానికి, దేశ సార్వభౌమత్వాన్ని కాపాడటానికి, జాతీయ ఐక్యత తప్పనిసరి.
సమగ్రత అనే పదాన్ని 1976ల6 42వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా ఇందిరాగాంధీ ప్రభుత్వం ప్రవేశికలో పొందుపరిచింది. సమగ్రత ప్రజల మధ్య జాతీయ భావాన్ని పెంపొందిస్తుంది.
మనదేశంలో 1970వ దశకంలో అనేక ప్రాంతాల్లో ప్రాంతీయవాదం, వేర్పాటువాదం తలెత్తాయి. వీటి ఫలితంగా సమగ్రత అనే పదాన్ని ప్రవేశికకు చేర్చారు. దీని ప్రకారం భారత సమాఖ్య నుంచి ఏ ఒక్క ప్రాంతం లేదా రాష్ట్రం విడి

డాక్యుమెంట్ పోయింది

ఉప్పలంచి స్వాతి నందిని భర్త ఉప్పలంచి ఉమాశంకర్ వర్జినల్ లింకు డాక్యుమెంట్ నెం.5290/1988 గల డాక్యుమెంట్ ఫైల్ మోటకొండూర్ నుండి భువనగిరికి ఆర్టిసి బస్సులో వస్తున్న క్రమంలో పోయినది. దొరికినచో ఈ నెంబర్లను సంప్రదించగలరు 95422 22957,9177441995.

ప్రతికా ప్రకటణ

కె.శివకుమార్ తండ్రి లాలయ్య ఆలేరు మున్సిపల్ 6వ వార్డు బహదూర్‌పేట యాదాద్రి భువనగిరి అను నేను ఆలేరు నుండి హైదరాబాద్ వెళ్లే క్రమంలో బస్సులో ప్రయాణిస్తుండగా పర్సు పోగా అందులో ఏపి29బిడబ్ల్యూ 9243 గల మారుతి స్విఫ్ట్ విఎక్స్ఐ, బిఎస్ మోటర్ కారుగల ఆర్‌సి పోయినది. దొరికినచో ఫోన్ నెం.9949387307, 9652486647ను సంప్రదించగలరు.